18.2.1994 శుక్రవారం, 12 పేజీలు, సంపుటి: 65, సంచిక: 7, విడి ప్రతి: రు. 2.00 లు

జమీన్ రైతు

నారాయణుడే ఆంధ్రా భోజనానికి
హోటల్ నాగార్జున
పాండీబజారు-టీ.నగర్,
మద్రాసు-17.
Phone 445239

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

తెలుగుదేశం ముక్కలౌతుందా?

తెలుగుదేశం పార్టీలో చీలిక అనివార్యంగా కనిపిస్తోంది. ఎన్.టి. రామారావు రెండో పెళ్లి తర్వాత ఆ పార్టీలో ఏర్పడ్డ రాజకీయ సంక్షోభం ముదిరి పార్టీ నిలువునా చీలిపోయే పరిస్థితి నెలకొనివుంది. లక్ష్మీ పార్వతి గృహ ప్రవేశంతో మామా అల్లుళ్ల మధ్య పెద్ద అగాధం ఏర్పడింది. గతంలో పార్టీకి సంబంధించి ఏ చిన్న కార్యక్రమాన్ని నిర్వహించాలన్నా ఎన్టీఆర్ తన ఇద్దరల్లుళ్లను సంప్రదించేవారు. ప్రస్తుతం పార్టీలో ఆ పరిస్థితి లేదు. ఎన్టీఆర్ ఒక్కరే నిర్ణయాలు తీసుకుంటున్నారు. అల్లుళ్లను మాటమాత్రంగా కూడా సంప్రదించడం లేదు. పైగా అల్లుళ్ల దగ్గరకు ఎవరినీ వెళ్లకుండా కట్టడి చేస్తున్నారు. పార్టీ అంటే ఎన్టీఆర్ మాత్రమే, అల్లుళ్లకు ఎటువంటి సంబంధం లేదన్న అభిప్రాయాన్ని ఎన్టీఆర్ వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్‌లో వచ్చిన ఈ మార్పుకు ఆయన రెండో

> **అల్లుళ్లతో సంబంధం అనర్హతే!**

భార్య లక్ష్మీ పార్వతి కారణమని అల్లుళ్లు మండి పడుతున్నారు. పార్టీలో మొదటి నుంచి వున్న తమను దూరంగా నెట్టేసి, నిన్నగాక మొన్న వచ్చిన లక్ష్మీ పార్వతికి పట్టం కట్టేందుకు ఎన్టీఆర్ ప్రయత్నిస్తున్నాడని అల్లుళ్లు మథన- పడి పోతున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో జిల్లా కమిటీలను రద్దు చేసి అడ్‌హాక్ కమిటీల నియామకం పేరుతో తమ సన్నిహితులను, మద్దతుదార్లను దూరం చేయాలని ఎన్టీఆర్ కుట్రపన్నారని ఇద్దరల్లుళ్లు బాహాటంగానే చెబుతున్నారు. అడ్‌హాక్ కమిటీల్లో ఎన్టీఆర్ భక్తులకు మాత్రమే స్థానం కల్పిస్తున్నారు. అల్లుళ్లతో ఏమాత్రం సంబంధం వున్నా, పార్టీలో వారు ఎంతటి కీలకమైన స్థానంలో వున్నా కూడా నిర్దాక్షిణ్యంగా తప్పించాలన్నది ఎన్టీఆర్ ధ్యేయంగా కనబడుతోంది. దీని కోసం జిల్లాల వారీగా ఎన్టీఆర్ భక్తుల జాబితాను స్వయంగా తెప్పించు కుంటున్నారు. పెద్దల్లుడు డాక్టర్ డి. వెంకటేశ్వర రావు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రకాశం జిల్లా, చిన్నల్లుడు ఎన్. చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరు నుంచి కూడా ఎన్టీఆర్ రహస్యంగా జాబితాలను తెప్పించుకున్నారు. ఈ పరిణామంతో ఇద్దరల్లుళ్లు కుతకుత ఉడికి పోతున్నారు. కనీసం తమ జిల్లాల్లో కూడా తమను సంప్రదించక పోవటంతో ఎన్టీఆర్ ధోరణి తేట తెల్లమైందని వారంటున్నారు. ఇక పార్టీలో వున్నా, లేకున్నా పెద్ద వ్యత్యాసం ఏమీ లేదన్న అభిప్రాయం ఇద్దరల్లుళ్లలో వుంది.



ఒకే ఒరలో ఇద్దరల్లుళ్లు

ఇన్నాళ్లు నిప్పు-ఉప్పులా వున్న ఇద్దరల్లుళ్లు ఇప్పుడు సయోధ్య బాటలో వున్నారు. గతంలో మాదిరిగా కీచులాట కొనటం వల్ల సాధించేదేమీ లేదని అల్లుళ్లిద్దరూ పునరాలోచనలో

అడ్‌హాక్ కమిటీల తర్వాత తిరుగుబాటు

జిల్లాల వారీగా అడ్‌హాక్ కమిటీల నియామకం తర్వాత

> **అడ్‌హాక్ కమిటీల తర్వాత వీధుల్లోకి రావాలని ఇద్దరల్లుళ్ల ఆలోచన- అత్తో, తామో తేల్చుకొనే పంతం!**

పడ్డారు. ఎన్టీఆర్ నిరంకుశ వైఖరిని ఎదుర్కోవాలంటే ఇద్దరల్లుళ్లు కలిసి పని చేయాలని ఉభయవర్గాలకు చెందిన మద్దతు దారులు భావిస్తున్నారు. ఇద్దరి మధ్య సయోధ్య కుదిరితే ఎన్టీఆర్‌ను లొంగదీయడం పెద్ద కష్టమేమీ కాదని వీరంటున్నారు. ఈ దిశగా ఇప్పటికే చర్చలు ప్రారంభమయ్యాయి. ఇటీవల రాజ్యసభ సభ్యుడు ఎర్రా నారాయణస్వామి సన్మాన సభలో ఇద్దరల్లుళ్లూ ఒకే వేదికపై నుంచి మాట్లాడటం ఇక్కడ గమనార్హం. పార్టీ శ్రేయస్సు కోసం, పార్టీని మొదటి నుంచి నమ్ముకొని వున్న వారికోసం తమ మధ్య విభేదాలను విస్మరించి కలిసి కట్టుగా పని చేయాలని ఇద్దరల్లుళ్లూ ఒక అవగాహనకు వచ్చారని అంటున్నారు.

ఎన్టీఆర్‌పై తిరుగుబాటు జెండా ఎగరేసేందుకు ఇద్దరల్లుళ్లూ వ్యూహం రూపొందిస్తున్నట్లు తెలిసింది. అడ్‌హాక్ కమిటీల్లో ఎలాగూ పాత తరం వారికి అన్యాయం జరుగుతుంది కాబట్టి తిరుగుబాటుకు అదే మంచి ముహూర్తమని అల్లుళ్లు అభిప్రాయ పడుతున్నారు. పార్టీ లోపల తమంతగా తాము బయట పడకుండా పార్టీలో వుండే పోరాటం చేయాలన్నది అల్లుళ్ల వ్యూహంగా కనబడుతోంది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ తమను పార్టీ నుంచి బహిష్కరించే పక్షంలో వీధుల్లో పడి పార్టీ విధేయుల మద్దతు కూడగట్టాలని అల్లుళ్లు భావిస్తున్నారు.

* * *

ప్లాన్ అడిగేదమ్మెవరికుంది?

రాజధాని నగరం నడిబొడ్డ నరగిన బంజారా హిల్స్ రోడ్డు నెంబరు 13 లో నాలుగంతస్తుల మిద్దె ఒకటి చక చకా ముస్తాబవుతోంది. ఆ ఇంటి తాలూకు ప్లానుకు ఇంత వరకు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి కానీ, రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి కానీ లేవు. అంత మాత్రం చేత ఆ ఇంటి నిర్మాణానికి అవరోధాలంటూ ఏమీ లేవు. పర్మిషన్ లేని ఇంటి నిర్మాణాన్ని అడ్డుకునే నాధుడు కానీ, ఆపే ధైర్యం కాని అటు అధికారులకు, ఇటు ప్రభుత్వానికి లేదు కాక లేదు. పర్మిషన్ లేకపోతే పూరి పాకనైనా కూల్చేసే హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు ఆ ఇంటి ఛాయలకు కూడా వెళ్లే ధైర్యం వుండను గాక వుండదు.

ఆ ఇల్లు ఏ సాధారణ పౌరుడిదో అయితే ఘనత వహించిన కార్పొరేషన్ అధికారులు వీరంగం వేసి పునాదులతో సహా మరీ పెకలించేసే వారే కానీ అది ఈ రాష్ట్రాన్ని ఏడేళ్ల పాటు పరిపాలించి మాజీ అయి,

> **నాలుగంతస్తుల ఇళ్లయితే మాత్రం అనుమతి కోసం ఎదురుచూడడానికి ఎన్టీయారా, మజాకానా?**

ప్రస్తుతం ప్రతిపక్ష నాయకుడి హోదాలో ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ఎన్టీఆర్ సొంత ఇల్లు కావటం వల్ల సదరు సర్కారు వారి వెన్నులో వణుకు పుట్టి, ఆ ఛాయలకు కూడా వెళ్లకుండా, కనీసం కన్నెత్తైనా చూడకుండా అపర ధృతరాష్ట్ర వైఖరిని అవలంబించడం భలారే విచిత్రం. ఎన్టీఆర్ బంజారా హిల్స్ రోడ్డు నెంబరు 13 లో వుంటున్న తన ఇంటిని పార్టీ నిధుల కోసం అమ్మేస్తానని ప్రకటించాక దాని ఎదురుగానే నాలుగంతస్తుల ఇంటికి పునాదులు తవ్వించాడు. పార్టీ కోసం నిధులు లేని కారణంగా వుంటున్న ఇంటిని తెగనమ్మేస్తానని పత్రికల్లో ప్రకటించిన ఎన్టీఆర్ పాత ఇంటిని అమ్మక పోగా కొత్త ఇంటిని యుద్ధప్రాతి పదిక మీద లక్షలకు లక్షలు వెచ్చిస్తూ యమస్పీడులో నిర్మాణాన్ని చేపట్టారు. కొత్త ఇంటి తాలూకు ప్లానును మున్సిపల్ కార్పొరేషన్‌కు పంపారట. అయితే ఆ ఇల్లు వున్న జోన్ ప్రకారం దానికి

కొరవ 7 పేజీలో

WAIT AND SAVE SCHEME

BPL

Introducing BPL Refrigerating Systems



Booking Price	Sale Price	Booking Price	Sale Price	Booking Price	Sale Price
Rs. 23,000	Rs. 24,990	Rs. 35,000	Rs. 35,990	Rs. 21,990	Rs. 23,990

Authorised Sales & Service Dealer:
BABU ELECTRONICS
Trunk Road, NELLORE - 1. Ph: 24212.

విజయమహల్ బ్రిడ్జి వాయిదా అన్యాయం!

విజయమహల్ రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద బాక్స్ టైప్ అండర్ బ్రిడ్జి నిర్మాణం అనవసర రాజకీయ వివాదాలకు దారి తీస్తున్నది. పదిహేనేళ్లకు పైనుంచి ప్రజలడుగుతున్న కోరిక ఇది. బాలాజీ నగర్ విస్తృతంగా పెరిగి పోయింది. రైలు కట్టకు అవతల దాదాపు లక్ష జనాభా నివాసముంటున్నారు. వారందరినీ మెయిన్ టౌన్‌తో కలిపే ఒకే ఒక మార్గం ఈ లెవల్ క్రాసింగ్. కొన్ని వేల వాహనాలు రోజూ అటూ ఇటూ గేటు దాటాలి. రైళ్ల రద్దీ కూడా పెరిగి పోవటంతో పట్టుమని పది నిముషాలు గేటు తెరచి వుండడానికి వీలు లేకుండా వుంది. ఒక్కొక్కసారి గంటల పర్యంతం గేటు దగ్గర పడిగాపులు గాయాల్సి వస్తున్నది. ఆ నరకం పగవాడికీ వద్దు. బాలాజీనగర్‌లో ఎందుకు కాపురం వుంటున్నామా అని పౌరులు తమను తాము తిట్టుకోవలసిన దుర్గతి. ఆత్మకూరు బస్టాండు, సౌత్ స్టేషన్ అండర్ బ్రిడ్జిలు రెండూ దండగై పోతున్నాయి. బ్రిటిషు వాళ్లు, ఆనాటికి వున్న పరిజ్ఞానంతో కట్టిన ఆత్మకూరు బస్టాండు బ్రిడ్జిని, మేధావులనదగిన మన ఆర్‌అండ్‌బి ఇంజనీర్లు అతి తెలివి ప్రయోగించి నిరుపయోగం చేశారు. చినుకు వాన పడితే, సౌత్ స్టేషన్ బ్రిడ్జి వలె అదీ రిజర్వాయర్‌గా మారిపోతున్నది. వన్ టౌన్, టు టౌన్‌ల మధ్య సంబంధాలు తెగి పోతున్నాయి.

ఇన్ని వేల మంది జనంతో ముడిపడి వున్న ఒక ప్రధాన నిర్మాణాన్ని రైల్వే వారు ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావటం లేదు. పదిహేనేళ్ల క్రితం, రామచంద్రా రెడ్డి మునిసిపల్ కమీషనర్‌గా వున్నప్పుడు ఐదు లక్షల నిధులు తీసుకున్న రైల్వే శాఖ ఎప్పటికప్పుడు రేటు పెంచుకుంటూ పోయి. చివరగా ఎమ్మెల్యే శ్రీ జకె రెడ్డి తన నియోజక వర్గ నిధుల నుంచి ఇచ్చిన పది లక్షలతో సహా 30 లక్షలు దండుకున్నది. కాని, పని మాత్రం మొదలు పెట్టలేదు. నిజానికి రైల్వేలకిది చాలా చిన్నపని. రైలు కట్టకు అటు, ఇటు ఇళ్లు విపరీతంగా పెరిగి పోవటం వల్ల అక్కడ అండర్ బ్రిడ్జి, ఓవర్ బ్రిడ్జిలు రెండూ వీలు కావు. అందువల్ల బాక్స్‌టైప్ బ్రిడ్జి తలపెట్టారు. అది ఒక సాధారణ తూముతో సమానం. రైల్వేలు తల్చుకుంటే ఎంత ఆలస్యం చేసినా మూడు నెలల పని. కట్టాల్సిన డబ్బు కట్టేసినా, పౌర సంఘాలు ఎన్ని వినతి పత్రాలిచ్చినా, ఎందరు అధికార్లకు మొరపెట్టుకున్నా రైల్వేలలో చలనం రావడం లేదు. సిపిఎం సభ్యులు గేటు క్రింద గుడారం వేసుకొని ధర్నాలు చేస్తున్నారు. అది వారి మొద్దు నిద్ర వదిలించడం లేదు.

> ప్రైవేటు బ్రిడ్జికి ప్రాధాన్యతిచ్చి ప్రజల కోరికను ప్రక్కన బెట్టడం విమర్శలకు దారితీస్తోంది; ఎమ్మెల్యేలిద్దరూ బాధ్యత స్వీకరించాలి!

అయితే పార్లమెంట్ సభ్యుడు శ్రీ మాగుంట సుబ్బరామ రెడ్డి తమ ఛారిటీస్ స్థలాల వద్ద తలపెట్టిన విశాలమైన అండర్ బ్రిడ్జి పని మాత్రం రైల్వేశాఖ వెంటనే చేపట్టింది. నేషనల్ హైవే ప్రమాణాలకు అనుగుణమైన, రెండు లైన్ల బ్రిడ్జి ఇది. చిన్న బాక్స్ టైప్ బ్రిడ్జికి 30 లక్షలు కట్టించుకున్న రైల్వే ఇంత పెద్ద నిర్మాణానికి మాత్రం 36 లక్షలతో సరిపెట్టుకున్నది. ఈ వ్యత్యాసం ఎందుకో అర్థం కాదు. టౌన్ అభివృద్ధికి ఈ బ్రిడ్జి కూడా అవసరమే. సౌత్ స్టేషన్ అండర్ బ్రిడ్జి దాటిన తర్వాత, బైపాస్ రోడ్డు ఏర్పడినప్పటికి నేషనల్ హైవే పై నడిచే వాహనాలు టౌన్‌లోకి రావడానికి మార్గం లేదు. పొడువునా రైలు కట్ట అడ్డం. ఈ కొత్త బ్రిడ్జి వల్ల వాహనాలు నేరుగా దర్గామిట్టకు రాగల్గుతాయి. వానాకాలం రోజుల తరబడి ట్రాఫిక్ నిల్చిపోయే ప్రమాదం తప్పుతుంది. అయితే విజయమహల్ రెండింటితో పోల్చినప్పుడు దీనికి సత్వర ప్రాధాన్యత లేదు. రైల్వే శాఖ రెండింటినీ ఒకేసారి మొదలు పెట్టి



వుంటే అందరూ హర్షించే వారు. కాని ప్రైవేటు బ్రిడ్జికే ప్రాధాన్యత ఇచ్చింది. దీనివల్ల రాజకీయ విమర్శలు తలెత్తుతున్నాయి. సిపిఎం ఈ సమస్యను తమ స్వంత ప్రచారానికి వాడుకొంటున్నది. రైల్వే జనరల్ మేనేజర్ గారేమో - మాగుంట బ్రిడ్జి పూర్తయ్యే వరకు విజయమహల్ ప్రస్తావనే లేదు పొమ్మంటున్నాడు. ఎన్నికల సంవత్సరంలో ఇటువంటి రాజకీయ రభసలు ఎవరికీ మంచిది కాదు.

ఈ సమస్య ప్రజలలో లేనిపోని అపార్థాలు, అపోహలు, అపవాదులకు దారి తీయక ముందే మాగుంట సుబ్బరామ రెడ్డి గారే పూనుకొని, రైల్వే ఉన్నతాధికార్లతో సంప్రదించి వెంటనే విజయమహల్ లెవల్ క్రాసింగ్ పని మొదలయ్యేట్లు చూడాలి. ఆయన, పద్మశ్రీ కలసి ఈ బాధ్యత తీసుకుంటే ఇదేమీ కొరుకుడు పడని సమస్య కాదు!

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-
అర్థ సంవత్సర చందా రూ. 50/-
విడిప్రతి రూ. 2.00

ఉత్తరక్రియలు



మా అభివృద్ధికి కారకులు

ఆనం కృష్ణారెడ్డి గారు

(Retd. Librarian, N.B.K.R. College, Vidyanagar)

12.2.1994 తేది శనివారం స్వర్గస్థులైనారు.
వారి ఆత్మకు చిరశాంతి కలుగజేయాలని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

ఉత్తరక్రియలు

24.2.94 తేది గురువారం నెల్లూరు పొగతోటలోని డోర్ నం. 16/982 మా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

ఆనం జ్యోత్స్న - భార్య ఆనం పద్మనాభ రెడ్డి - కుమారుడు
ఆనం హేమాద్రి రెడ్డి, నిరంజన్ రెడ్డి - సోదరులు
ఆనం రాజమ్మ, పూర్ణకళ - వదినెలు

అక్కలు - బావలు
ఉండేల మాలకొండా రెడ్డి - సరస్వతమ్మ,
చుండి తిమ్మారెడ్డి - సుశీలమ్మ,
వసంతమ్మ.

కూతుళ్లు - అల్లుళ్లు
గూడూరు లక్ష్మణ కుమార్ రెడ్డి - లక్ష్మి,
తూపిలి వెంకట
నాగేంద్ర కుమార్ - శైలజ.

మనుమరాళ్లు,
గూడూరు లాస్య తూపిలి సుధా ప్రియాంక

కుంటిసాకులు వద్దు!

ఎండాకాలం వస్తున్నదంటే మండే ఎండల కంటే ఎక్కువగా కరెంట్ కోత గుర్తుకు వచ్చి గుండెలు గుభిల్లు మంటుంటాయి. ఎకెనిమి రేర్లకు సైనుంచి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను కరెంట్ కాపం విడవకుండా పట్టి పీడిస్తున్నది. వరుణదేముడు కరుణించి, ఆకాల వర్షాలు కురిపించి, గత ఏడాది ఆ బాధ అంతగా అనుభవించ కుండా రక్షించారు. ఈ సంవత్సరం మాత్రం అంధకారపు శిక్ష తప్పేట్లు లేదు. అప్పుడే కొరత మొరలైపోయింది. హైటెన్షన్ వినియోగదారులకు కోత విధించారు. గ్రామాలలో కరెంట్ సరఫరా వేళలను 13 గంటలకే కుదించారు. పై వెల నుంచి నగరాలు, పట్టణాలలోని ఇళ్లకు కూడా పాయంత్రం ఒకటి రెండు గంటలు కోత పెట్టక తప్పేట్లు లేదని అధికారులు చెప్తున్నారు.

వాగార్జునసాగర్, శ్రీశైలం వంటి జలాశయాల్నింటిలోనూ నీటి మట్టం రోజు రోజుకూ పడిపోతుండడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. పులిమీద పుట్రలా విజయవాడ థర్మల్ కేంద్రం లోని ఒక యూనిట్ చెడి మూలపడింది. రుతుపవనాలు జూన్ నెలకు కాని రాష్ట్రంలో ప్రవేశించవు. అప్పటివరకు జలాశయాలు నిండే అవకాశం లేదు. విజయవాడ కేంద్రం పూర్తిస్థాయిలో పనిచేసినా, రానున్న ఐదారు నెలలు కరెంట్ కోత తప్పదు. తెలుగు దేశం పరిపాలనా కాలం నుంచి రాష్ట్రంలో కరెంట్ ఉత్పత్తికి, సరఫరాకు పొంతన లేకుండా పోయింది. ఎన్టీఆర్ గారు అదనపు విద్యుదుత్పాదన సంగతే పట్టించు కోలేదు. రాష్ట్రం అంధకారంలో మగ్గిపోతున్నా, పరిశ్రమలు మూత పడుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వుండి పోయారు. హైడల్ జల విద్యుత్కేంద్రాలు తప్ప, థర్మల్ విద్యుత్ ఉత్పాదన పెంపకంపై శ్రద్ధ చూపక పోవడం వల్ల ఎండాకాలంలో ఈ బాధ అనుభవించాల్సి వస్తున్నది.

గత ఐదారేర్లలో విద్యుత్ వినియోగం సైతం పూహించనంత పెరగడం కొరతకు ఒక కారణం. అన్ని కేంద్రాలూ పూర్తి స్థాయిలో పనిచేసినా, ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయకుంటే కరెంట్ చాలదు. వ్యవసాయ కనెక్షన్లు ఈ మధ్యకాలంలో రెట్టింపుగా పెరిగాయి. ఇంకా అన్ని కనెక్షన్ల కోసం రైతులు దరఖాస్తులు పెట్టి ఎదురు చూస్తున్నారు. చాల పరిశ్రమలు జనరేటర్సుపై ఆధారపడి ప్రతికుతున్నాయి.

తెలుగుదేశం వైఫల్యాలను ఎత్తిచూపి, కుంటిసాకులు చెప్పి తప్పించుకునే అర్హత ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. అధికారంలోకి వచ్చిన ఈనాలుగేర్లలో వారు చేసింది ఏమీ లేదు. ముద్దనూరు థర్మల్ కేంద్రం ఇంకా నిర్మాణంలోనే వుంది. పైవేటు విద్యుద్యుత్కర్మాగారాల విషయంలో ఇప్పటికీ తుది నిర్ణయం తీసుకోలేకున్నారు. విశాఖపట్నం, కృష్ణాపట్నం కేంద్రాలకు ప్రమోటర్ల ఎంపిక జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వాలు చురుకుగా వ్యవహరించి వుంటే ఏటిలో ఏ ఒకటైనా తప్పకి ఉత్పత్తి ప్రారంభించి వుండేది. ఇప్పటి పరిస్థితిని బట్టి మరొక నాలుగేర్లను గాని అవి సిద్ధమయ్యేట్లు లేవు. అప్పటి వరకు ఏమి చేయాలి? రాష్ట్రం అంధకారంలో మ్రగ్గి పోవలసిందేనా?

ఆధునిక జీవన స్రవంతికి విద్యుశ్శక్తి ప్రాణవాయువు వంటిది. కరెంటు దీపం వెలగని నాగరికతను, మోటారు తిరగని పరిశ్రమను పూహించ లేము. ఆర్థికాభివృద్ధికి రోడ్లు, విద్యుత్ వంటి సదుపాయాలు పునాదుల వంటివి.

ఎప్పటి కప్పుడు రాజకీయావసరాల కోసం, ఓట్లు రాబట్టుకోవడం కోసం చాలా చాలని ఖజానాను అనుత్పాదక సంక్షేమ పథకాలకు తరలించడం వల్ల ఈ మౌలిక రంగాలు దెబ్బతిని పోతున్నాయి. ఇప్పటికైనా నాయకులు కళ్లు తెరవకుంటే రాష్ట్రం ముందుకు కాదు, వెనక్కు నడుస్తుంది.

ఈ ఏడాది కరెంట్ కొరతను ఏ విధంగా ఎదుర్కొంటారన్నది ప్రశ్న. ముఖ్యమంత్రి, విద్యుత్ మంత్రులిర్వురూ నిన్నమొన్నటి వరకు కోత వుండదని చెప్తూ వచ్చారు. ఇప్పుడు చెప్పకుండానే దీపాలార్పేస్తున్నారు. అధికారుల అంచనాలను బట్టి, రిజర్వాయర్లలో నీటి మట్టాన్ని బట్టి చూస్తే తెలుగు దేశం ప్రభుత్వ హయాంను గుర్తుకు తెచ్చే రీతిలో చీకటిలో మగ్గక తప్పదని స్పష్టమవుతుంది. విద్యుత్ మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కేంద్రంతో మాట్లాడి, ఒప్పించి నేషనల్ గ్రిడ్ నుంచి అధిక కోటా పొందడం, మిగులు రాష్ట్రాల నుంచి అదనపు వ్యయం భరించి అయినా తీసుకొని రావడం చేయాలి! ఎన్నికల సంవత్సరంలో ప్రజలను అంధకారంలో మ్రగ్గజేస్తే దాని పరిణామాలు తీవ్రంగా వుంటాయన్న నిజమైన వారు జ్ఞప్తిలో వుంచుకోవాలి.

జమీన్‌రైతు

ఐఎఎస్ అధికారులకైతే అన్ని సౌకర్యాలుండాలా?

గతవారం 'జమీన్‌రైతు'లో బెని గారి 'పరిక్రత్ర వివాదం' శీర్షికలో మీరు వ్రాసిన వార్త చదివి బరి వ్రాస్తున్నాను. మీరు ఆ వార్తలో పూర్తిగా పాయింట్ కలెక్టర్ గారిని సమర్థిస్తూ వ్రాశారు. క్రింది స్థాయి వుద్యోగులు, తాము పనిచేసే చోట కావురాలు వుండడం లేదని దానివల్ల పరిపాలన అస్తవ్యస్తం అవుతుందని మీరు చేసిన వాదన సరికాదు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వుద్యోగస్తులకు ఏ కనీస వసతులు వున్నాయా లేవా అన్న విషయం ఎవరికీ పట్టదు. అదే మంచి వుద్యోగాలకు చిమ్మల్ని మేపిస్తే పిలవాలా అని పై స్థాయి అధికారులంటారు. ఒకే జిల్లాలో పని కలెక్టర్‌గా, డిఆర్‌డిఎ పిడిగా, డిడిగా పనిచేసిన ఐఎఎస్ అధికారి మళ్లీ అదే జిల్లాకు బెని ఎలా అయ్యారు? క్రింది స్థాయి వుద్యోగులకు అదేచోట ప్రమోషన్ ఇవ్వరే, జిల్లా ప్రధాన కేంద్రంలో వున్నతాధికారులకు అన్ని సౌకర్యాలూ అందుబాటులో వుంటాయి. వీళ్లనే మళ్లీ ఏ కరీంనగర్, శ్రీకాకుళం, అదిలాబాద్, ఖమ్మంలకు పొమ్మంటే పోక రాజకీయ నాయకుల అండతో నెల్లూరు వంటి ఆధునిక నగరాలలో స్థిర నివాసాలు ఏర్పరచుకుంటున్నారు. చేతిలో అధికారముందని ఏదైనా చేసే ముందు గురువింద గింజ సామెత గుర్తుకు తెచ్చుకొంటే చాలు!

నెల్లూరు జె. రాజ్యలక్ష్మి

విముక్తి కోసమే జ్ఞాపకం చేసుకోవాలి!

11 తేది జమీన్‌రైతు సంచికలో 'అంబేద్కర్ పేరుపై ఇంత రభస ఎందుకు' అని ములుముడి

జనవాణి

జనార్దనరావుగారు రాసిన లేఖ చదివాక మళ్లీ ఉత్తరం రాయాలనిపించింది. ఆయన పుత్రరంలో మంచి మనిషి చేసే పనికి చాటింపు అక్కర లేదన్నారు. రాజ్యాంగ రచనా మండలిలో చాలామంది పనిచేశారు వారి పేర్లు ఎక్కడ పెడకార్నన్న వాదనను లేవదీశారు. ఎవరో చాటింపు వేస్తేనే, సైకెత్తితేనే అంబేద్కర్ అందరికీ కనబడడం జరగలేదు. అట్టరుగు జాతిలో జన్మించి శ్రీమంతుడిలో విద్యా సంపన్నుడై తాజాజ్వలా నిప్పులు చిమ్ముకుంటూ నింగి కెగసిన మహా మేధావి దేశంలో మరొకరున్నారా? మహారాష్ట్రలో పుట్టి పెరిగిన వారు కాబట్టి ఆ ప్రాంతం నుంచే దళితుల అభివృద్ధి కోసం సంస్కరణలు ప్రవేశపెడుతూ ఎదిగాడు. అందుకే చంద్రునికో నూలుపోగులా 'బాబాసాహెబ్ అంబేద్కర్ మరాట్వాడా విశ్వ విద్యాలయం' గా పేరు పెట్టారు. అంతేగాని మరాట్వాడా పేరు మార్చలేదు. ఆగ్రవర్ణాల్లో దరిద్రులున్నారు. ఈ మాటలు అక్షర సత్యాలే. కాని గ్రామానికి ఒక గ్రామంగా అంటరాని వాళ్లగా వేరు చేయబడి కడుపు దహించుకు పోయే అవమానాలను సహస్రాం ఎంత కాలమని దళిత జీవితం గడపాలి? వీరి విముక్తి కోసమే అంబేద్కర్‌ని ప్రతి నిత్యం జ్ఞాపకం చేసుకోవాలి.

కోవూరు - బి.వెంకటసుబ్బయ్య

కామాక్షి నగర్‌లో దొంగల బెడద

ఈ మధ్య సంతపేటలోని కామాక్షి నగర్‌లో దొంగల బెడద ఎక్కువైంది. ఒకే వారం మూడిళ్లలో దొంగతనాలు జరిగాయి.

కాంవ 12 పేజీలో

18.2.1944

పేజీలు 6, వెల 0-1-6

నెల్లూరు ముచ్చట్లు

ఓయ్యం విషయంలో జరిగే అక్రమాలు అలానే వున్నవి. కపిల కరవు గూడా తిరుగా ప్రారంభమైంది. 'రె' దొర పోయిన తర్వాత యిం వుంటున్నదని ప్రజలలో అపోహ పైలుచేరుతున్నవి. సమర్థుడైన పిస్టి ఆఫీసరు మన్నారురావు వాయుడు చేతులో వుంది గూడ కలెక్టరు గారు ఉదాసీనంగా ఉన్నా దెందువల్ల? వారి వేదనకు పోవడం లేదా ఏమిటి?

పొంగూరు రామ్మ

పొంగూరు రామ్మమ్మ అనే బ్రాహ్మణ స్త్రీని బలవంతంగా చెఱచినారు అని పోలీసులు పెట్టిన కేసు తోసిపేశారు. పక్షం మీద ఆధార పడవలసిన అక్షరాలా తెలుస్తుంది కేసు యొక్క నిజా నిజములు? కావున వారి జడ్డిమెంటు నలా వుంచి మా జడ్డిమెంటు గూడ రెండు ముక్కల్లో వినిపిస్తాం_

జమీన్‌రైతు

మా పక్షులు దేముడు, లోకము, వీరిని మేము బాగా విచారించాము. కోర్టు కొచ్చి నిజం చెప్పలేరు గాని మా విచారణలో మాత్రం అబద్ధం చెప్పరు. కేసు జరిగింది నిజం. నెల్లూరంతా గొల్లుమన్నది. స్త్రీ లోకమంతా రద్దరిల్లి పోయింది. పొంగూరు రామ్మమ్మ నిజంగా వ్యభిచారిణి యగుగాక. యిప్ప పడనప్పుడు వ్యభిచారిణిని మాత్రం గోపాల కృష్ణయ్య గారు కల్లంగట్లు యాలంబాదినారట. సభకు సంబంధం లేకపోయినా యిది చెయదగిన పని కాదని మా యభిప్రాయం. కాళి

50 ఎళ్ళ క్రితం ఈవారం

రామేశ్వర యాత్రా సందర్శమున్నూ, ఆ ఖర్చులు బూర్తు కోవడానికి కల్లంగర్ల యాలమున్నూ? ''గోవును జంపి చెప్పులు దానం జేసిన''ట్టుంది.

బుచ్చిరెడ్డిపాళెం

బుచ్చిరెడ్డిపాళెం శ్రీమతి దొర్ల రుక్మిణమ్మ గారికి మా సానుభూతి. అమ్మా! నీ దాన మహిమచే మబ్బు వలె గమ్మిన యీ దుర్వార్త మంచువలె విరిసి పోవుగాక అని దేవుణ్ణి ప్రార్థించడం తప్పితే మేమేమి చేయగలం తల్లీ!

రాయలసీమ కామం

రాయలసీమ కామానికి లక్షలాది పనూలు కేసి యిచ్చిన బొంబాయి ఆంధ్ర సభాధ్యక్షులున్నూ, బొంబాయిలో ప్రకటింపబడు సైమ్సు ఆఫ్ ఇండియా పత్రికకు ప్రధాన రిపోర్టరున్నూ, మన హెడ్ మాస్టరుగా వుండిన స్వదేశీయ బైరవును సుబ్బారావు గారి సోదరుడున్నూ అయిన మన హనుమంతరావు గారు నెల్లూరు వచ్చిన సందర్భంగా వారికి పౌరుల పక్షాన మా ప్రేమ పూర్వక స్వాగతము. ఆంధ్ర సభాధ్యక్షులుగా వారు చేసిన చేయుచున్న సేవకు మా ధన్యవాదాలు.



మాడరన్ స్కూలు ఎగ్జిబిషన్‌లో వుంచే ఇటుకరాళ్ల పగులగొడ్తున్న ఒక కరాటే విద్యార్థి పిల్లల కళాతృష్ణను వ్యక్తపరుస్తున్న అందమైన బొమ్మలు

మాడరన్ స్కూలు ఎగ్జిబిషన్!

పిల్లలు కాదు - పిడుగులన్నించారు!

చిన్న పిల్లలలోని సృజనాత్మక శక్తిని, వారి ఆలోచనలను తక్కువగా అంచనా వేయకూడదని 14 వ మాడరన్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సైన్సు ఎగ్జిబిషన్‌కు వెళ్లిన ప్రతి ఒక్కరూ ఒప్పుకొని తీరుతారు. పిల్లలు కాదు; వారు, పిడుగులను నన్నించింది. టౌన్ ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్య, ఆక్సిజన్ పుట్టుక్ ద్వారా పెట్రోలు పొదుపు, ఇవన్నీలలో తయారు చేసి వాటిని తలదన్నే విధంగా తయారు చేసిన బొమ్మలు, కూడా ప్రదర్శన వేషంగా ఆకట్టు కున్నాయి. ఆరు పదులకు పైగా వున్న మార్పును చూస్తూ ఎమ్మెల్యే కె రెడ్డి విస్తుపోయి ప్రతి ఒక్క విద్యార్థి పేరూ తెలుసుకొని భుజం తట్టి మరీ ప్రోత్సహించారు. విజయమహల్ గేటు సమస్యపై ఏదవ తరగతి విద్యార్థి కిరణ్ చక్కని ఆహ్లాదకరమైన రూపొందించారు. ధర్మాకోలుతో, వూలుతో సొబగు తయారు చేసిన ఎలుక ప్రతిమ అందర్నీ ఆకట్టుకుంది. కుమారి అజిత కరాటేలో తనకు ఎదురు లేదంటూ కాలుతున్న ఇటుకను బద్దలు కొట్టింది. స్కూల్ అసెంబ్లీ, బహుమతులు పంచారు. చక్కని ఏర్పాట్లు చేయడం తోపాటు వచ్చి పోయే వారికి ఓపికతో సమాధానాలు చెబుతూ కరస్పాండెంట్ విజయకుమార్ రెడ్డి చాలా కష్టపడ్డారు రోజు.

నెల్లూరు సంగతులు

బాలల సైన్సు కాంగ్రెస్

నెల్లూరు జిల్లా సైన్సు కాంగ్రెస్ సభ ఐటివల మాడరన్ స్కూల్ ఆవరణలో ఘనంగా జరిగింది. జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు పాల్గొని వివిధ పరిశోధనాత్మక వ్యాసాలు సమర్పించారు. వీటిని నిష్ణాతులైన శాస్త్రవేత్తల బృందాలు పరిశీలించి ఉత్తమమైన వాటి నివేదికలను ఎంపిక చేసి వచ్చేనెల రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతారు. పార్ స్కూల్ విద్యార్థుల వ్యాసాలు బహుమతులను పొందగా ఆ విద్యార్థులకు మాడరన్ స్కూల్ కరస్పాండెంట్ వి. విజయకుమార్

కొరవ 8 పేజీలో

సణుగుడు

* ముఖ్యమంత్రి ఫోటోను పూజించి తరించ బోతున్న మేగోరె
* ఆ కారెక్కడానికి విలేఖర్లకు సిగ్గేయలేదా?

ప్రశాంతంగా వున్న జిల్లా రాజకీయ కొనేరులో రాయి విసిరి కలక రేపి జాస్తున్నారు మేగోరె. ఆయన రాజకీయాల దెప్పుడూ విలక్షణ శైలి. అల్లు కదలరు, పడక కుర్చీ వదలరు; ప్రజలతో సంబంధాలుండవు; ప్రజలంటే ఎట్లా వుంటారో తెలుకోవడానికి ప్రయత్నించరు; ఏ ఎన్నికలలోనూ పోటి చేయరు; ఏ పదవికి పోటికి రారు; అధికారంలో వుండేవారిని కీర్తనలతో ఆకాశానికెత్తుతూ, లేనివారిని పత్రికా ప్రకటనలతో తూర్నానబడుతూ, వ్యాపారావసరాలు గడుపుకుంటూ, జిల్లా రాజకీయ సందడులలో ముందు సీట్లో ఆసీనుడౌతూతా నున్నానన్నిస్తుంటారు. పెద్ద వాయకులొస్తే ముందు పూలమాల తానే వేస్తారు. అప్పుడెప్పుడో పారపాటు జిప అర్థశత వచ్చి తప్పుచేసింది కాని, మేగోరె వ్యవహార శైలికి రాజకీయ పదవులు రావడం కష్టమే. నాయకుడిగా ఎదిగే సామర్థ్యం ఆయనలో లేదు. ఇతర జిల్లా నాయకుల పంచెచెంగు పట్టుక తిరిగే తత్వం కాదు. ఇంటి చేరువాసన ఆయన్నింత దూరం లాక్కొని వచ్చింది. అటువంటి మేగోరె ఇప్పుడొక రాజకీయ కలకలం స్పష్టిక కారణం కావడం విశేషమే. ఆయనకు ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డి గారి మీద ఎందుకో వున్నట్టుంది ప్రేమ పుట్టుకొచ్చింది. దాన్నిట్లా ప్రదర్శించాలో అర్థం కాలేదు. ముసలాయన అంత సులభంగా ఎవరంటే వారిని దగ్గరకు రానిచ్చేరకం కాదు కదా? ఇంకెట్లామరి ? అప్పుడాయనకో అద్భుత ఐడియా తట్టింది! అలనాడు భరతుడు తన అన్నగారి చెప్పులనే అన్నగా భావించి ఆరాధించినట్లు తానెందుకు చెయకూడదనుకుని ముఖ్యమంత్రి ఫోటోను పూజించ దలచారు. ఇంట్లో పెట్టుకొని దండ వేసి పొష్టాంగ పడితే ఎవరు చూస్తారు? అసలాయన కెట్లా తెలుస్తుంది? పబ్లిక్ ప్రదేశంలో ప్రయత్నిస్తే వినాయక చవితి వీధి సంతవలె తయారౌతుంది. పూర్వాశ్రమంలో తనకు పదవి ఇచ్చిన జిల్లా పరిషత్ భేషుగ్గా వుంటుం దనుకొని, దాన్నే ఎంచుకున్నారు. స్వంత పనుల మీద నెల్లూరు వచ్చేసిన పశ్చిమ బెంగాల్ గవర్నర్

డోలేంద్ర

డాక్టర్ కె రఘునాథ రెడ్డిగారు ఈ ఫోటో ప్రతిష్టాపన కార్యక్రమం నెరవేర్చనున్నారు. విజయభాస్కరరెడ్డి గారి వంటి ఫ్యూరలిస్టేను - అధికారంలో వున్న కారణాన- కీర్తించి, తరించే భాగ్యం కల్గడం కంటె రఘునాథరెడ్డి గారి యాథాపిన్ల సోపలిప్పి జీవితానికి సార్థకత మరేమి వుంటుంది చెప్పండి? చచ్చి సమాధిలో వున్న లోహియా గారి ఆత్మ ఈ వార్త విని చిరశాంతి పొంది వుంటుంది.

మేగోరె, విజయభాస్కరరెడ్డి గారి పటం పెట్టి పూజించు కొంటానంటే ఎవరికీ అభ్యంతరం లేదు. కాని అందుకు బిప్రవను ఎందుకెంచు కొన్నట్లు? జిల్లా పరిషత్ హాలు మేగోరె స్వంత ఆస్తికాదు. అక్కడ ఫోటో పెట్టడమంటే అది అధికారిక కార్యక్రమమౌతుంది.

కొరవ 10 పేజీలో

చేతితో తాకని శుభ్రత-చవులూరించే రుచి, స్వచ్ఛత!
చేతితో తాకకుండా, పూర్తిగా యంత్రాల సహాయంతో
అధునాతన ఓరులో తయారౌతున్న
నిర్మల వక్కపొడి
పదిహేను సైసల పొట్లాలను రుచి చూడండి!
నిర్మల వక్కపొడి నెల్లూరు 524 002.

CROWN-TV


ఎలక్ట్రానిక్స్ సేల్స్ & సర్వీస్ డీలర్స్:
సాయిబాబా సౌండ్స్ ట్రంక్‌రోడ్, నెల్లూరు
ఫోన్: 25428

CORAMANDAL AQUA CULTURE LTD.,
Project Office: 24/II/116, Santhi Nagar, Dargamitta, Nellore - 524 003.

Ref: CACL/CW-II Phase Dated: 14.2.94

TENDER NOTIFICATION

Sealed Tenders are invited for the following Civil Works of the Company at Kothakodur village, Thotapalli Gudur Mandal, Nellore District.

Sl. No.	Name of the Work	Approximate amount put to tender Rs.	Earnest money deposit Rs.	Stipulated period in months	Cost of tender documents Rs.
1)	Construction of Power Shed	5,76,000/-	2,900/-	1	100/-
2)	Construction of Hatchery approach road	8,15,000/-	4,100	2	100/-

CONDITIONS: 1) Last date for issue of Tender Schedules will be 25.2.94.
2) Last date for the receipt of Tender Documents will be 28.2.94
3) Tender Schedules will be issued only to agencies with sufficient experience in the Civil Works related to Marine Aqua Farms.

Chairman



వ్యవసాయ ప్రదర్శన ప్రారంభోత్సవ దృశ్యం- మంత్రి కలికి యానాదిరెడ్డి, కలెక్టర్ సాంబశివరావు ,జెడిలు రాజేంద్ర ప్రసాద్, రామలింగారాజు, తూపిలి వనమాలి, మేగోరె వగైరా.

స్మగ్లర్లను వదిలేసి సైకిల్ వాలాల పై అటవీ ప్రతాపం!

కొండను త్రవ్వి ఎలుకను పట్టిన చందాన వుంది రాపూరు ఫారెస్ట్ స్టాఫ్ అధికారుల తీరు చూస్తుంటే! నిత్యం లక్షలాది రూపాయల విలువైన ఎర్ర చందనం లారీల్లో తరలి పోతుంటే వారిని పట్టుకోను దమ్ములేని అధికారులు సామాన్యులపై మాత్రం తమ దర్పం ప్రదర్శిస్తున్నారు. ఇటీవల సైకిళ్లపై కొట్టల మోపులను తీసుకొచ్చేవారిపైనా, కోత మిల్లుల వద్ద మంచం కోళ్లను కొయించుకోను వచ్చే వారిపైనా కేసులు నమోదు చేస్తున్నారు. ఏరో ఒక ఆదివారం సరదాగా ఏ రోడ్డు ప్రక్కనో డొక్కు జీపు ఆపుకొని దారిన పోయే వారిని ఆపి భయభ్రాంతులను చేసి వారి జేబుల్లో వుండెది కొట్టేస్తున్నారు. ఆ సమయంలో స్మగ్లింగ్ సరుకుతో పోయే లారీల కోలికి మాత్రం పోవడం లేదట. పెద్ద పెద్ద మొత్తాలు చాలక చిన్న చిన్న వాటిని కూడా వదలని వీరి కక్కుర్తి బుద్ధిని వర్ణించను మాటలు చాలవు.

కలిచేడుకు మైకా కమీషనర్ వరాలు!

మైకా మైన్స్ రక్షణార్థం రాష్ట్రాల సర్వాధినేత శ్రీ పి. సాంబశివరావు 8 తేది నెల్లూరు పర్యటనకు రాగా కలిచేరు కార్మిక సంస్థ వాయకులు ఆయనను కలిసి తమ సమస్యల చిట్టా ముందుంచారు.

ఆ అధికారి వెనువెంటనే వారి కోరికలు తీరుస్తూ పుత్రద్యులు జారీచేశారు. పొదుతో సంబంధం లేకుండా కార్మిక సంస్థ పాఠశాలలో చదువుకొనే విద్యార్థులందరికీ స్కాలర్ షిప్పులు మంజూరు చేయడం, కలిచేడు సెంట్రల్ ఆసుపత్రికి లేడి డాక్టర్, మొబైల్ డాక్టర్, తలుపూరు ఆసుపత్రికి మరో డాక్టర్ నియామకానికి ఉత్తర్వులు ఇవ్వడంతోపాటు గృహ నిర్మాణానికి 5 వేలకు బదులు 13 వేలు ఇస్తానన్నారట. వీటిలో 10 వేలు అప్పుగాను, మిగతా మూడువేలు వుచితంగా ఇస్తానని వాగ్దానం చేశారట. అడిగిన వాటికల్లా వున్నతాధికారి కాదనక పోయే సరికి కార్మికుల ఆనందానికి పట్టపగ్గాల్లేకుండా వుంది. ఆయనను కలిసిన నాయకుల్లో పి. రమణయ్య, షేక్ యాసఫ్ వున్నారు.

రైతుల్లో ఎంత ఉత్సాహమో!

వి.ఆర్.కాలేజి చర్చి గ్రౌండ్‌లో ప్రభుత్వ శాఖలన్నీ కలసి ఏర్పాటు చేసిన జిల్లా వ్యవసాయ పారి పశు ప్రదర్శన సూపర్ హిట్టయ్యింది. గ్రామీణ రైతుల ప్రతిభా సామర్థ్యాలకు గీటు రాయిగా నిలిచిన ప్రదర్శన పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టు కొన్నదనడానికి ఇనంలో కిట కిట లాడిన గ్రౌండ్‌ను ఆడిగితె చాలు. నిర్వహించిన వివిధ పోటీల్లో సామాన్యుడి మొదలుకొని కలక్టర్ గారి సతీమణి వరకు పోటీపడి పాల్గొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 45 స్టాల్స్‌లో వ్యవసాయ, వుద్యానవన శాఖలవి మినహా తతిమ్మావన్నీ, ప్రభుత్వ స్టాల్స్ మాదిరే దిగేడుస్తుండినాయి.వైద్య, ఆరోగ్య శాఖ స్టాల్‌ను చూస్తుంటే పెద్దాసుపత్రి కంపు గుర్తు కొచ్చింది. ప్రైవేట్ స్టాల్స్‌లో విప్పో వుద్యానవనం అన్నింటా ఫైలెట్‌గా ఆకర్షించింది. ఆగ్రోస్ సంస్థ కూల్‌డ్రింక్స్ రుచిని వర్ణించ లేమంటి బాబోయ్!

12 తేది ప్రదర్శనకు వుదయం 9 గంటలకు రిబ్బన్ కట్ చేయాల్సిన రెవ్యూ మంత్రి యానాదిరెడ్డి గారు రాకకాల

వ్యవసాయ ప్రదర్శన గ్రాండ్ సక్సస్

మందని 10.30 వరకు ప్రాంగణం ఛాయల్లోకి రాలేదు. వచ్చిన మూరు నిమిషాల్లోనే పశువులు, పొట్టేళ్ల పాకలు చుట్టేశారు. పోయిన సారి ప్రతి రైతునూ డాక్టర్ బెజవాడ గోపాల్ రెడ్డి పేరు పేరునా పలుకరించిన తీరు గుర్తుకు తెచ్చుకొని దూరాభారం నుంచి వచ్చిన రైతులు మంత్రి వైఖరిని తూలనాడారు. 114 పశువులు పాల్గొన్న ఈ ప్రదర్శనలో 74 బర్రెలు, 40 పొట్టేళ్లు, 20 గొర్రెలు, 7 మేక పోతులు,42 సంకర జాతి పశువులు పోటీ పడ్డాయి. కోట మండలం గూడలి గ్రామరైతు కొండారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెర్పి ఆవు ప్రథమ స్థానం కొట్టేసింది.

కొరవ 7 పేజీక్రో



పొదలకూరు విద్యార్థులపై విద్యుత్ శాఖ కోపం

పొదలకూరు విద్యార్థులపై విద్యుత్ శాఖాధికారులు కనుక వహించినట్లున్నారు. విద్యార్థులు చదువు సాగించే వేళల్లో విద్యుత్ కోత అమలు పరుస్తున్నారు. ప్రతిరోజూ రాత్రి 10.30 నుండి 11.30 వరకు, చదువు తలకెక్కి తెల్లవారు ఝాము 4 గంటల నుండి 6 గంటల

కొరవ 8 పేజీక్రో

చదువుల సదనానికి చేయూత నిమ్మని అభ్యర్థిస్తున్నాము!

శ్రీ వేణుగోపాలస్వామి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి

నూతన భవన నిర్మాణం, నెల్లూరు ఎసినగర్ సమీపంలో శరవేగంతో జరుగుతూంది. ప్రఖ్యాత ఆర్కిటెక్ట్‌లు కళాత్మకంగా రూపొందించిన సుందర భవన సముదాయమిది. ఆధునిక కళాశాల కవసరమైన హంగులు, వసతులన్నీ వుంటాయి. 180 నుంచి 900 చ.అ. వైశాల్యం కల్గిన 40 తరగతి, పరిపాలనా గదులు; 1800 చ.అ. వైశాల్యం కల్గిన రెండు లైబ్రరీ, లేబరేటరీ హాళ్లు రెండంతస్తులలో పొందికగా అమరుతున్నాయి. మొత్తం భవన విస్తీర్ణం రమారమీ 45 వేల చదరపు అరుగులు.

కోటి రూపాయల పైన వ్యయంకానున్న ఈ బృహత్తర చదువుల సదనం నిర్మాణానికి భగవంతుడి పై భక్తి, విద్యావ్యాప్తి పై మక్కువ కల్గిన దాతల నుంచి విరాళాలు అభ్యర్థిస్తున్నాము. ఒక్కొక్క చదరపు అరుగుకు 210 రూపాయల లెక్కన దాతలు తమకు తోచిన విస్తీర్ణానికి విరాళాలిస్తే, వారి పేరుతో ఆయా గదులు నిర్మితమౌతాయి. చిన్న మొత్తాలూ స్వీకరించి, ఒక గదికి సరిపడా ఆయా దాతల పేర్లు కలిపి సమష్టిగా ప్రకటించడం జరుగుతూంది. విరాళాలకు పూర్తి ఇన్‌కంటాక్స్ రాయితీ కల్పిస్తూ ఇన్‌కంటాక్స్ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.(HQRS No. J (2) 93 / 94 NLR) దాదాపు ఐదు వేల మంది విద్యార్థులతో మినీ విశ్వవిద్యాలయం మాదిరి కళకళలాడుతూ నెల్లూరు సీమకే శోభతేనున్న సుందర విద్యామందిరం మాది. దేశ, విదేశాలలో వున్న నెల్లూరీయులు ఈ బృహత్తర కృషిలో ఉడతాభక్తి సహకారం అందించాలని మనవి. భగవంతుడి పేరుతో వున్న విద్యాసంస్థ కాబట్టి ఇటు మాధవ సేవ అటు మానవ సేవ, మధ్యలో స్వంత జిల్లా రుణం తీర్చుకొనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, జిల్లా గర్వపడే విద్యా సంస్థల సముదాయంగా దీన్ని తీర్చిదిద్దడానికి మారు చేయూత నందించండి!

ఆనం వివేకానంద రెడ్డి, సెక్రటరీ & కరస్పాండెంట్

నెల్లూరు [illegible]
[illegible]

జనార్దన రెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎన్. జనార్దన రెడ్డి బహుశా 20 తేది నెల్లూరు రావచ్చు. వారం రోజులపాటు జిల్లాలో, వెంకటగిరి నియోజక వర్గంలో పర్యటిస్తారు. ఇంకా కార్యక్రమం ఖరారు కాలేదు.

గ్రిగోరా నాటిక

మా చిత్ర సమీక్షకుడు శ్రీ గ్రిద్దలూరు గోపాలరావు రచించిన పెళ్లిముహూర్తం నాటిక 21 తేది సోమవారం మధ్యాహ్నం 12.40 గంటలకు విజయవాడ కేంద్రం నుంచి రేడియోలో ప్రసారమౌతుంది. ఇంతకు ముందు ఇదే నాటిక టివిలోనూ ప్రసారమైంది. కళాకారులంతా నెల్లూరీయులే.

ఆసక్తిదాయకంగా వుంటుంది- మర్చిపోకుండా రేడియో ఆన్‌చేసి వినండి

లా పరీక్షల్లో పెళ్లకూరు హరీష్ ఫస్ట్



నెల్లూరు విఆర్ లా కాలేజి విద్యార్థి పెళ్లకూరు వెంకట హరీష్ వెంకటేశ్వర విద్యాలయం ఫస్ట్‌గా ఉత్తీర్ణులై గోల్డ్‌మెడల్ పొందారు. ఫైనల్ లా పరీక్షల్లో, యూనివర్శిటీకంతటికీ వచ్చింది ఒకే ఒక ఫస్ట్ క్లాసు- అది హరీష్‌కు దక్కింది. హరీష్, మొదటి, రెండవ సంవత్సరాలలో కూడా విశ్వ విద్యాలయం ప్రథముడుగా పాసై, బంగారు పతకాలు పొందారు. బికాం వరకు మద్రాసు క్రిస్టియన్ కాలేజిలో చదివిన హరీష్, మన ప్రొఫెసర్ పిసిరెడ్డి మనుమడు; న్యాయవాదిగా రాణిస్తూ సినిమాలకు వెళ్లి చేతులు కాల్చుకొని తిరిగి వచ్చి, మళ్లీ నల్లకోటు వేస్తున్న శ్రీ పెళ్లకూరు అమరేంద్రరెడ్డి కుమారుడు.

ఆ విద్యార్థికి మా అభినందనలు

జాయింట్ కలెక్టర్ వివాదం రచ్చకెక్కింది

నెల్లూరు జాయింట్ కలెక్టర్ శ్రీ సతీష్ చంద్రకు, రెవిన్యూ ఉద్యోగులకు మధ్య చెలరేగిన వివాదం రచ్చకెక్కింది. ఉభయులూ పత్రికల్లో ఆరోపణలు సంధిస్తున్నారు. తమను అనవసరంగా మానసిక వేదనకు గురిచేస్తున్నారన్న ఆరోపణతో 16 తేది జెసి నిర్వహించిన ఒక అధికారిక సమావేశాన్ని బహిష్కరించారు. 17 తేది ధర్నా చేశారు. ఈ ఆందోళనలో రెవిన్యూ, సర్వే, సివిల్ సప్లయిస్ విభాగాల ఉద్యోగులు కొందరు మాత్రమే కలిశారు. అధికశాతం రెవిన్యూ ఉద్యోగులు ఈ ఆందోళనలో పాలు పంచుకోవడం లేదు. రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకుడు, ఇందుకూరుపేట ఎంఆర్ఓ శ్రీ రాధాకృష్ణమూర్తి దీనికి నాయకత్వం వహిస్తున్నారు. నెల్లూరులో కాపురం వుంటున్నందుకు హెచ్ఆర్ఏ నిలిపి వేసిన ఎమ్మార్వోలలో ఆయనా ఒకరు. ఆయన బాధకు అదీ ఒక కారణం కావచ్చు. అయితే జెసి. వారు చేస్తున్న ఆరోపణలన్నింటినీ తిరస్కరించారు.

ఎమ్మార్వోలు టౌన్‌లలో కాపురాలుండడం, సివిల్ సప్లయిస్ గోడౌన్ ఇన్‌చార్జీలు అవినీతికి పాల్పడడం, సర్వేయర్లు డ్యూటీలు ఎగ్గొట్టి తిరగడం వంటివి తన దృష్టికి వచ్చినప్పుడు చర్యతీసుకోవడం తప్పా అన్నది జెసి ప్రశ్న; తనకు ఎవరిపైనా కక్షలేదని, డ్యూటీ సక్రమంగా నిర్వహించమని మాత్రమే తాను చెప్తున్నానని అయినంటాకు. ఉద్యోగులలో ప్రబలిపోయిన అవినీతి, అలసత్వం వంటివి అదుపు చేయాలంటె సతీష్ చంద్ర వంటి అధికార్లు వుండాలి. సమస్య లుంటే చర్చలతో పరిష్కరించుకోవాలి తప్ప ధర్నాలు, బహిష్కరణలతో బెదరించ జూడడం ఉద్యోగులకు తగిన పని కాదు. కలెక్టర్‌గారు వీరిని గట్టిగా మందలించడం అవసరం వి. శేషగిరిరావు.

మంత్రాలయంతో సహా ముగ్గురు మఠాధిపతులు నెల్లూరు వస్తున్నారు

మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం అధిపతి శ్రీ సుషమీంద్ర తీర్థ పాదులు, శ్రీ వ్యాసరాజ మఠాధిపతి శ్రీవిద్యాపయోనిధి తీర్థ శ్రీ పాదులు, శ్రీ పాదరాజ మఠాధిపతి శ్రీ విజ్ఞాననిధి తీర్థపాదులు 23 తేది సాయంత్రం నెల్లూరు వస్తున్నారు. రంగనాథ స్వామి దేవాలయం దగ్గర వారికి పుర ప్రవేశ స్వాగత సత్కారం జరుగుతుంది. 24 తేది సంతపేట శ్రీ వ్యాసరాజ మఠంలో ఉత్సవాలు, పూజలు, ఇతర కార్యక్రమాలుంటాయి. భక్తులు విశేషంగా తరలి రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు, కార్య నిర్వహణాధికారి శ్రీ వి. శేషగిరిరావు.

హైవే దోపిడి ముఠా దొరికింది.

శ్రీకాళహస్తి నుంచి కావలి మధ్య నేషనల్ హైవే పైన ఆడవారిని ఎరగా చూపించి లారీ డ్రైవర్లను దోచుకునే దోపిడి ముఠా ఒక దానిని నెల్లూరు పోలీసులు పట్టుకున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. వయస్సులో వున్న అమ్మాయిలను రాత్రిపూట రోడ్డుపై నిలబెట్టి, డ్రైవర్లను ఆకర్షించి వ్యభిచారం పేరుతో చెట్ల ప్రక్కకు తీసుక వెళ్లి, అక్కడ మాటువేసి వుండిన దొంగల చేత దేహ శుద్ధి చేసి జేబులు ఖాళీ చేసే ముఠా ఇది. హైవే మీద వ్యభిచారానికి అలవాటు పడిన డ్రైవర్లు అమాయకంగా వీరికి బలైపోతున్నారు. అయితే చెప్పుకోవడానికి సిగ్గు పడి, పోలీసు కంప్లయింట్ కూడా చేయడం లేదు. ఎస్‌పి శ్రీ రమణమూర్తి గారి దృష్టికి ఈ సంఘటనలు రావడంతో, స్పెషల్ పార్టీని ఏర్పర్చి, వలపన్ని కొందర్ని పట్టుకున్నారు. వెంకటేశ్వరపురం, నాయుడుపేట, అల్లూరులకు చెందిన ఎరుకల యువతులు, యువకులు ఈ ముఠాలో వున్నారట. అయితే వారి వెనుక వున్న ఇతర ముఖ్యుల కోసం గాలింపు జరుపుతూ ఇంకా కేసు దాఖలు చేసినట్లు లేదు.

సిసిఎస్‌కు కొత్త సిఐ

నెల్లూరు సెంట్రల్ క్రైం స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా శ్రీ వైఆర్‌వి నాగేశ్వరరావు నియమితులైనారు. ఇక్కడుండిన శ్రీ హనుమంతరావును విజిలెన్స్‌కు బదలీ చేశారు.

నాగేశ్వరరావు లౌకికుడైన అధికారి. మంచి పేరు తెచ్చుకుంటారని ఆశిద్దాం.

మరణం



సిఏఎం హైస్కూలు రిటైర్డ్ తెలుగు పండిట్ శ్రీ ఉప్పల రాఘవ శర్మ(78) 30 తేది మరణించారు.

కొరవ 7 పేజీలో

వస్త్ర రంగంలో ప్రఖ్యాతి గాంచిన మోహిని స్టో



స్వామిదాస్ కాన్వెంట్ ఎదురుగా (వాసవి నగర్) బాలాజీనగర్,

B.R. Ads., Ph: 24351

ఎగ్జిబిషన్

(5 వ పేజీ తరువాత

వ్యవసాయశాఖ స్టాల్‌లో వుంచిన బురదగుంట రైతు జి. వెంకురెడ్డి పండించిన 13 అడుగుల ఎత్తు జొన్నకర్ర, 120 కిల్లోల కాయలు కాసిన రత్నం కాలేజీ పిల్లల కోరి చెట్టు గెల, నారాయణరెడ్డిపేట రైతు కె.వి. ప్రసాద్ నాయుడు పండించిన 90 సెంటీమీటర్ల పొడుగు పొట్లకాయ.

13 తేది పెంపుడు కుక్కల ప్రదర్శనను జిల్లా మంత్రి శ్రీ వసల పెంచలయ్య ప్రారంభించారు. 149 పెంపుడు కుక్కలు పాల్గొన్న ప్రదర్శనలో ఏ శేఖర్ రెడ్డి డాబర్ మెన్ జాతి కుక్క ఛాంపియన్ గా బంగారు పతకం కొట్టేసింది. మాజీ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ల్యాబరేడర్ జాతి కుక్క ద్వితీయ బహుమతి పొందింది.

చివరి రోజైన 14 తేది బహుమతి ప్రదానోత్సవ సంబరం - రైతుల నాయకత్వంలో వ్యవసాయ పాడి పశువుల ప్రదర్శనలు జరిగితే సహజంగా వుంటుందని మరింత విజయ వంతమయ్యేందుకు తోడ్పడుతుందని ప్రభుత్వవిప్ సివి శేషారెడ్డి అన్నారు.

జాగర్తా సమితి అధ్యక్షుడు తూపిలి వనమాలి, వగైరా తదితరులు పాల్గొన్నారు.

మన్నారు పోలూరు చెందిన డి.ఎస్. రెడ్డి ఉత్తమ రైతు అవార్డుతోపాటు వేదికపైనే డిసిసిబి బ్యాంకు అధ్యక్షుడు వేమారెడ్డి రామచంద్రారెడ్డి ప్రకటించిన 5 వేల రూపాయలు మొత్తాన్ని ఎమ్మెల్యే జనార్ధన రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ గ్రామంగా పొట్లూరు తరపున సర్పంచ్, ఉత్తమ స్టాల్‌గా నిప్పో, ఉత్తమ పూల ప్రదర్శనకు శ్రీమతి రమా సాంబశివరావు, ఎన్.ఎల్.ఆర్ 33235 పండించిన ఈదగాలి రైతు ఎం. రాజశేఖర రెడ్డి బహుమతులు పొందారు. కలెక్టర్ సతీమణి పూల ప్రదర్శన జనం మన్ననలే కాదు దేవుళ్లమంత్రి స్పెషల్ కాంప్లిమెంట్లు పొందింది. కష్టపడింది ఆమె అయితే, అభినందనలు కలెక్టర్‌కు అందించి మగబుద్ధి చూపించారు మంత్రి. ప్రదర్శన విజయవంతం కావడంలో అగ్రికల్చర్ జె.డి. రాజేంద్ర ప్రసాద్, పశు సంవర్థక శాఖ జె.డి. రామలింగ రాజా, డైస్ట్రిబ్యూటర్ డాక్టర్ రాఘవరెడ్డి, డాక్టర్ కుమార స్వామి రెడ్డిల కృషి ప్రశంసనీయం!

తెలుగుదేశం

(మొదటి పేజీ తరువాత)

ప్రభుత్వం అనుమతి ఇవ్వాల్సి వుంచటం. సదరు ఫైలు ప్రభుత్వానికి పంపి కార్పొరేషన్ చేతులు దులిపేసుకుంది. ఆ ఇంటి నిర్మాణం తాలూకు ఎన్టీఆర్ సమర్పించిన ప్లాను అనేకతేడాల పుట్ట కావడంతో కొన్ని ముఖ్యమైన మార్పులు, చేర్పులు చేయాలని కోరుతూ ప్రభుత్వం ఎన్టీఆర్‌కు దాన్ని తిప్పిపంపింది. అయితే ఎన్టీఆర్ మాత్రం మార్పులకు ససేమిరా అంగీకరించలేదు. దీని పై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కూడా ఎన్టీఆర్‌తో రాయబారం నడిపి నచ్చచెప్ప చూశారట. అయినా ఎన్టీఆర్ అంగీకరించలేదు. ఈ వివాదం పెండింగ్‌లో వుండగానే కొత్త ఇంటి పని మాత్రం చక చకా తన పని తాను చేసుకుంటూ పోతుంది. చట్ట ప్రకారం ప్రభుత్వ అనుమతి వచ్చే వరకు ఇంటి నిర్మాణాన్ని నిలిపేయాలి. కాని ఎన్టీఆర్ స్టైలే వేరు కావడంతో కొత్త ఇంటి మేస్త్రీలకు ఎటువంటి అవరోధా లేకుండా పోయాయి.

1994 మాడరన్ స్టోర్స్ స్వర్ణోత్సవ సంవత్సరం
మాన్‌స్టైల్ ప్రారంభోత్సవ సంవత్సరం
ఈ శుభసందర్భమున నరసింహారావు, చంద్రగుప్త, ప్రభాకర్ గార్లకు మా హృదయ పూర్వక శుభాకాంక్షలు.



హల్లో! బి.ఆర్. యాడ్స్ శ్రీనివాస్ మీ ఫోన్ నెంబర్ మార్చేసి మమ్మల్ని రఫ్ ఆడిస్తున్నారే ఇక నుంచి మేము 24851 చెయ్యాలన్న మాట... తస్సాదియ్యా!

A FOR ADVERTISEMENT B FOR B.R. ADS

The Advertising People For ఈనాడు ఆంధ్రజ్యోతి ఉదయం THE HINDU జమీన్‌రైతు

BR Ads NELLORE - 524 002

నెల్లూరు ముచ్చట్లు

(6 పేజీ తరువాత)

ఆయనకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. నెల్లూరులో ఎలక్ట్రానిక్ టైప్ రైటర్లు, డెస్క్‌టాప్ పబ్లిషింగ్ కంప్యూటర్ల రుచి మరిపిన రామన్ జాబింగ్ సెంటర్ యజమాని శ్రీ రామన్ ఆయన అల్లుళ్లలో ఒకరు.

ఫ్స్ అడుగిడుతోంది నేడు నిర్మాణ రంగంలోకి

అదే నాణ్యత... అదే విశ్వసనీయత...

నెల్లూరు పట్టణ ప్రధాన కూడలికి అతి దగ్గరలో అత్యంత ప్రశాంత వాతావరణంలో అపార్ట్‌మెంట్స్ అంటే ఇలా ఉండాలి అని మీరు అచ్చెరు చెందేలా మద్రాసుకు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్స్ నేతృత్వంలో వాస్తుశాస్త్రానుసరించి అతి త్వరలో ప్రారంభించనున్న

CAVALCADE

(A gracious way of Living)

మీ అభిరుచికి పడ్తుంది దర్పణం అని మా నమ్మకం.

మరి వివరాలకు

సంగం బిల్డర్స్ (ప్రై) లిమిటెడ్

C/o. మోహిని స్టోర్స్

ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 29662.

For those who want apartments that capture the spirit of aristocracy the choice is 'CAVALCADE'.

These apartments of SANGAM BUILDERS Private Limited have two bedrooms each measuring upwards of 900 sq.ft. It is within walking distance to Shopping Complex, Educational Institutions, Cinema Halls, etc. The upper floors have their own balconies and terraces.

Located amidst a quiet surrounding, yet near the main road. Although in the heart of the city, yet secluded. These apartments find themselves far from the maddening crowd.

- Ample Car Spacing
- Lift
- Excellent Ventillation
- Recreation Hall

శ్రీ గానుగపెంట వెంకట నరసారెడ్డి సత్రము

కోవూరు గ్రామము - నెల్లూరు జిల్లా

టెండరు నోటీసు

ఈ దిగువ పనులకు రిజిస్టర్డు కాంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1.A పనిపేరు : కళ్యాణమండపము నందు యినుప గ్రిల్సు ఏర్పాటు చేయుట

ఎస్టిమేటు మొత్తము రూ.29,000లు.
ఎర్నెస్టు మనీ డిపాజిట్టు: రూ.750/-

ఈ క్రింది చిరునామాలో చెల్లించి రశీదు టెండరునకు కుట్టవలెను.

2.B. కళ్యాణ మండపము పైభాగము పూర్తి లాదు వేయుట.

ఎస్టిమేటు మొత్తము: రూ48,000లు.
ఎర్నెస్టు మనీ డిపాజిట్టు: రూ1200లు.

ఈ క్రింది చిరునామాలో చెల్లించి రశీదు టెండరునకు కుట్టవలెను.

టెండర్ల డాక్యుమెంట్లధర :రూ 100లు.

టెండర్ల డాక్యుమెంట్లు జారీ: 21-2-1994 తేది నుండి 23-2-1994 తేది మధ్యాహ్నం 3 గంటల వరకు

టెండర్లు స్వీకరించు ఆఖరు తేది :24-21994- మధ్యాహ్నం 2.30 గం లోపు ఈ క్రింది చిరునామాలో ...

టెండర్లు తెరచు తేది: 24-2-1994 సాయంకాలము 4.30 గం.లకు నెల్లూరు దేవాదాయ శాఖ సహాయ కమీషనరు వారి ఆఫీసునందు హాజరైన టెండరు దార్ల సమక్షమున తెరువబడును.

ఎట్టి కారణము చూపకుండా, ఏ టెండరునైనా, లేదా అన్ని టెండర్లనైనా, కొంత భాగాన్నిగాని, పూర్తిగా గాని, అంగీకరించుటకు, తిరస్కరించుటకు గాని, హక్కు మేనేజింగు ట్రస్టీగార్కి కలదు. మిగిలిన వివరాలు ఆఫీసు వేళలందు తెలిసి కొనవచ్చును.

మేనేజింగు ట్రస్టీ

3/293- లక్ష్మీపురం
నెల్లూరు- 524 002

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-
అర్ధ సంవత్సర చందా రూ. 50/-

ఏసి హాలు బాడుగకు

నెల్లూరు ట్రంకురోడ్డులో, ఏసి సెంటర్ దగ్గర శ్రీ రంగసాయి కాంప్లెక్స్‌లో అధునాతన కంప్యూటర్ సెంటర్లు, కన్సల్టన్సీ సర్వీసులు ఇతర కార్యాలయాలకు అనువైన 430 చ.అ. విశాలమైన ఎయిర్ కండిషన్డ్ చేసుకోదగిన హాలు బాడుగకు ఇవ్వబడును. వివరాలకు

శ్రీ రంగసాయి కాంప్లెక్స్‌లో సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గం.లోగా సంప్రదించండి

ఫోన్: 26712

నెల్లూరు సబార్డినేట్ జడ్జిగారి కోర్టులో

S.C. No. 132/93

విజయబ్యాంకు, నెల్లూరు Rep. by its Manager -వాది

Vs

1. అరవ మనోహర్
2. B. మరియదాస్ -ప్రతివాదులు

1. అరవ మనోహర్ S/o. చెన్నయ్య 10/621, సంతపేట, నెల్లూరు.

మొదటి ప్రతివాదికి నోటీసు

వాది పై నంబరు దావా దాకీ రాబట్టే నిమిత్తము మీ మీద దాఖలు చేసియున్నందున మీరు 5-4-94 తేదిన ఉదయం 10 గంటలకు పై కోర్టులో హీరుగాని, వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కోని యెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడును.

వాయిదా 5.4.94 — పి. సమీర్‌బాబు, వాది తరపు న్యాయవాది

నెల్లూరు సబ్ కోర్టులో

E.P. 11 of 89
O.S. 100 of 85

Ponnaluru Kodandarami Reddy - Plaintiff / DHr

Vs

Anumareddy Gopal Reddy Alias Venkata Rajagopal Reddy - Defendant / JDr

ఈ క్రింద వివరించిన షెడ్యూలు దాఖలా ప్రతివాది తాలూకు స్థిరాస్తిని పై కోర్టు వద్ద 28.2.94 తేది వేలము జరుపబడునని యిందు మూలముగా తెలియజేయడ మయినది.

షెడ్యూలు

1. Nellore District Registration, Nellore Sub - Registration Nellore Taluq, wetlands situated in Gundlapalem Village


Patta: 120; S.No.: 195/1; Full-Extent: Ac 2.01; Extent Owned: Ac 2.01 Cents (0.811H)

D.H.R. Valuation Rs. 30,000/-

Amin's Valuation Rs. 30,100/-

N.B. : పై ఆస్తి మీద ఏలాటి పరాధీనములు లేవు

జి. ఆదిశేషారెడ్డి
DHr's Advocate



విలంగానే పిల్లలకోడిని తలపింప జేస్తున్న రత్నం కోచింగ్ సెంటర్‌లోని కొబ్బరి గెల: వ్యవసాయ ప్రదర్శనలో బహుమతి కొట్టేశాయి పిల్లలకోడి జాతి టెంకాయలు

నెల్లూరు సంగతులు (4 పేజీ కొరవ)

బహుమతులు అందజేశారు. సభకు విడవలూరు కళాశాల ప్రిన్సిపల్ కె.జి. విజయకుమార్ అధ్యక్షత వహించారు. తిరుపతి ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ కె.జి. కుమార్, జిల్లా కో ఆర్డినేటర్ పి.వి. లావణ్యరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రక్తికట్టని రాయల జయంతి

వర్ధమాన సమాజం 10వ తేది టౌన్‌హాల్‌లో నిర్వహించిన శ్రీకృష్ణ దేవరాయల జయంతి సభ రక్తి కట్టలేక పోయింది. రాయల రసజ్ఞతను తెలుసుకొందామని కొండంత ఆశతో పోతే-కొండకూలి మీద పడ్డంత నిరాశతో తిరిగి వచ్చేలా వుండింది. ఉపన్యాసకునిగా విచ్చేసిన జానపద కవి పులికంటి కృష్ణారెడ్డి గారు రాయలవారి పేరును పేర్కొనడం తప్ప, ఆయన కవిత్వపు తీరుతెన్నుల జోలికి మచ్చుకైనా పోలేదు. రాయలవి రెండే రెండు పద్యాలు; సూర్యాస్తమయం వర్ణన ఒకటి-వానాకాలపు రెడ్ల భోజనం గూర్చి మరొకటి చదివి, వాటి మధ్యలో తాను రాసిన పల్లె పదాలను వొప్పించారు. మాట్లాడినంత సేపూ తన పల్లె పదాల పూసే, పాపం రాచకవి పలుకుల పసందు కలికానికైనా ఎక్కడా కనిపించలేదు. రసజ్ఞులను రసభావ ధునిలో తెప్పల తేలించగల పద్యాలు జానపద కవి దృష్టినాకర్షించక పోవటం విడ్డూరమే. దానికితోడు రాయలవారు తన కాలంలో జానపద సాహిత్యాన్ని ప్రోత్సహించ లేదని వాపోయారాయన. ఆయన చెప్పిన 'మందు కొట్టినోడు మైకం పుంజుకుంటాడు-మైకు ముందు నిల్చినోడు మనుష్యులనే నంజుకుంటాడన్న' ఆశువు మాత్రం ఆయనకే తగినట్లు వుండింది.

సభాధ్యక్షులైన విజిలెన్సు శాఖ అడిషనల్ ఎస్.పి. పి.కృష్ణంరాజు సాహితీ అభినివేశం సభలో వ్యక్తమైంది. బయల్పడింది. ప్రజలను ప్రలోభ పెట్టే గావు కేకలను గేయాలుగా సాహిత్యం పేరుతో చెలామణి చేయడాన్ని తూర్పార బట్టారు. ఓర్వలేని తనాన్ని సూచించే సంస్కృత శ్లోకం ఒకటి చదివి ఫలరాజమైన మామిడి పండును చూసి అసూయ చెందిన నేరెడు పండ్లు నల్లబడ్డాయి, దానిమ్మల గుండెలు అవమానంతో పగిలాయి. పనసలు పగతో ఒళ్లంతా ముళ్లు చేసుకున్నాయి. కొబ్బరి కాయలు దిగులు నీళ్లు గుండెల్లో నింపుకొని చెట్టు చివరకు చేరుకొన్నాయని ప్రాచీన సాహిత్యాలు వ్లోషిస్తూ చక్కగా మాట్లాడారు. సభా పోషకులు చల్లగుండ్ల రామచంద్రయ్య శ్రేష్ఠి అధ్యక్ష, ఉపన్యాసకులను పట్టు శాల్వలతో సమ్మానించారు. సభారంభంలో ప్రభుత్వ సంగీత కళాశాల విద్యార్థులు మైథిలి, శైలజ, సాయికుమారి, దయాకర్, ప్రసాద్ గీతాలాపన చేశారు. అగస్త్యరెడ్డి వెంకురెడ్డి, కె.నరసింహారెడ్డి అతిథులను సభకు పరిచయం చేశారు. సమాజం కార్యదర్శి బి.వి.నరసింహులు కృతజ్ఞతాభివందనాలతో సభ ముగిసింది.

నీటితీరువా పన్ను చెల్లించకుంటే ఎలా?

రాష్ట్ర డ్రైనేజి బోర్డు ఛైర్మన్ ఎ.సి.వై.రెడ్డి బోర్డు సర్వసభ్య సమావేశంలో పాల్గొనను 14 తేది నెల్లూరు వచ్చారు. వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన కమిటీ సభ్యులు లక్షలాది రూపాయల కొత్త పనుల ప్రతిపాదనలను సమావేశంలో చర్చించి ఆమోదింపజేస్తే, జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యుడు మాత్రం ఏ ప్రతిపాదనా చేసినట్లు కనపడలేదు. అసలు పత్రికల వారితో ఛైర్మన్ పెట్టిన సమావేశానికి కూడా రాలేదాయన. జిల్లా రైతులు నీటి తీరువా పన్ను కట్టకుండా హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవడం వల్ల అభివృద్ధి పనులు ఆగిపోయినట్లు ఎసివై రెడ్డి చెప్పారు. జిల్లాలోని అన్ని పార్టీల రైతు నాయకులు ఈ 'స్టే'ను విరమింపజేస్తే ఐదున్నర కోట్లతో వివిధ మైనర్, మేజర్, మీడియం పనులతోపాటు బ్రిడ్జిల నిర్మాణం చేపడతామన్నారు. జిల్లా వాసి జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు పెన్నార్ డెల్టాలోని నాలుగు మేజర్ డ్రైన్ల పనులకు పాతిక కోట్లు ఉదారంగా మంజూరు చేయడం వల్ల పనులు త్వరగా పూర్తి కావస్తున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే సెస్సు మొత్తం 13 కోట్ల వసూలుతో నిమిత్తం లేకుండా డ్రైనేజి బోర్డుకు ప్రభుత్వం కేటాయించ గలిగితే ఎప్పటికప్పుడు కాల్వల రిపేర్లు చేయించ వచ్చన్నారు. వీటి సంగతేమో గాని ప్రపంచ బ్యాంకు కాంట్రాక్టర్లు, ఛైర్మను పర్యటనకు తగ్గ స్థాయిలో విందు ఏర్పాటు చేశారు. గవర్నర్, ముఖ్యమంత్రి వచ్చినప్పుడు కూడా సోమశిల గెస్టుహౌస్ మీటింగ్ హాల్‌లో పెర్ఫ్యూమ్ సువాసన ఎరుగము.

చిన్మయా మిషన్ యజ్ఞం

చిన్మయా మిషన్, భగవద్గీత సేవా సంత్సంగం సంయుక్తంగా విష్ణు సహస్రనామ స్తోత్ర యజ్ఞాన్ని 22 తేది టౌన్‌హాల్‌లో నిర్వహించ నున్నాయి. ఇఫ్కో ఛైర్మన్ పెళ్లకూరు రామచంద్రారెడ్డి, రాఘవ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ పి. వి. ప్రసన్నరెడ్డి దంపతులు, కె.వి.రత్నం, పినాకినీ బెవరేజస్ చిదంబరం ముఖ్య అతిథులుగా విచ్చేస్తారు. స్తోత్ర పారాయణ పూజలలో పాల్గొన దలచిన భక్తులు కార్డు సైజు కృష్ణుని ఫోటో, ప్రమిదలు, నువ్వుల నూనె, తదితర సరంజామాతో తరలి రమ్మని చిన్మయా మిషన్ అధ్యక్షులు కొండా బలరామిరెడ్డి కోరుతున్నారు.

జిల్లా వార్తలు (5 పేజీ కొరవ)

వరకు కొత ఏర్పించి కక్ష తీర్చు కుంటున్నారట. పరిస్థితి ఇలాగే వుంటే తమ పిల్లలు ఇంటర్, ఎస్.ఎస్.సి పరీక్షలు ఎలా చదివి వ్రాస్తారన్న బెంగతో తల్లిదండ్రులు కుమిలి పోతున్నారు. పొదలకూరు విద్యుత్ శాఖలో పనిచేస్తున్న వారి పిల్లలెవరూ పై క్లాసులలో వుండి వుండరేమో; వుంటే ఈ పని చేయరుగా!

జిల్లా గెజిటెడ్ లెక్చరర్ల సంఘం

ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికలు 6 తేది నెల్లూరు డి.కె. డబ్ల్యూ కళాశాలలో జరిగాయి. అధ్యక్షురాలిగా నెల్లూరు డి.కె. కళాశాల లెక్చరర్ శ్రీమతి జి. మేరీహేమ ప్రభ, ఉపాధ్యక్షుడిగా వెంకటగిరి ప్రభుత్వ కళాశాల లెక్చరర్ బి. రాజేంద్ర సింగ్, కార్యదర్శిగా నెల్లూరు ఎస్.కె. ఆర్ కళాశాల లెక్చరర్ కె. కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. కోశాధికారిగా విడవలూరు కాలేజీకి చెందిన ఎస్. గోపాలయ్యను, స్టేట్ కౌన్సిల్ సభ్యునిగా వెంకటగిరి లెక్చరర్ వి. బాబురావును ఎన్నుకొన్నారు.

శివారెడ్డి పద్యాలు

ఆడపిల్ల

ఆడపిల్ల పుడితే ఆగిపోతుంది గుండె
కట్నమెంత పెళ్ళి ఖర్చులెంత
ఆడపడచు వస్తే అల్లాయి దయచేస్తె
కాఫీ ఇడ్లీ టిఫిను ఖర్చులెంత!

ఖాదీ దుకూలము

కవికి నాకు జాలు ఖాదీ దుకూలమ్ము
కాగితాలు జాలు కలముజాలు
పారితోషికాలు పర్సుయేదే జల్లే
ఎక్కువైతె చేదు ఏదిగూర!

పంచాంగము

22 తేది మంగళవారం శుక్రమౌఢ్యమి నివృత్తి అగును.

ముహూర్తములు

23 తేది బుధవారం రాత్రి 10.30 గంటలకు గృహ ప్రవేశ వివాహములకు తులా లగ్నమున

25 తేది శుక్రవారం ఉదయం 9.52 నిమిషములకు వివాహ వ్యాపార ప్రారంభములకు మేషలగ్నమున సుముహూర్తములున్నవి.

ఫిబ్రవరి తిథులు

మాఘశుద్ధ:

తే 19 శని	అష్టమి	ఉ.గ. 8.36 వ
తే 20 ఆది	నవమి	ఉ.గ. 9.56 వ
తే 21 సోమ	దశమి	ఉ.గ. 10.45 వ
తే 22 మంగళ	ఏకాదశి	ఉ.గ. 11.05 వ
తే 23 బుధ	ద్వాదశి	ఉ.గ. 10.55 వ
తే 24 గురు	త్రయోదశి	ఉ.గ. 10.27 వ
తే 25 శుక్ర	చతుర్దశి	ఉ.గ. 9.10 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.

నెల్లూరు బజారు

మొలగొలుకులు

9672 క్రొత్తవి	3,000/-
9672 పాతవి	4,000/-
9674 పాతవి	4,100/-
9674 కొత్తవి	3,200/-
సున్నాలు పాతవి	3,600/-
5656	2,800/-
మొలగొలుకు	
బియ్యం (70 కి)	560/-
బంగారు సవర (8 గ్రా)	3,520/-
వెండి (10 గ్రా)	70/-

శ్రీ కాదంబరి హేర్ ఆయిల్

తెల్ల జుట్టు (నెరిసిన) శాశ్వత నలుపు తిరుగుటకు, బట్ట తల పై తిరిగి వెంట్రుకలు మొలచుటకు, రాలుటను అరికట్టుటకు, చుండ్రు, తలనొప్పి, పేను కొరుకుడును నివారించుటకు సాటిలేని మేటి ఆయుర్వేద ఔషధామృతము

తయారు: T. శ్రీనివాసులు స్వామి, జ్యోతిష్యాలయం, ఆంజనేయగుడి వీధి, గూడూరు

దొరుకు స్థలం: (1) నెల్లూరు: శ్రీ రాఘవేంద్రా ఆటో కలర్ జెరాక్స్ - అమరా మెడికల్స్ (ట్రంకురోడ్డు); గుప్తా ఫ్యాన్సీస్ (స్టోన్‌హౌస్‌పేట) - దార్ల మోటారు సైకిల్ మెకానిక్ స్పెషలిస్ట్ (కనకమహాల్ ప్రక్క నందు) పద్మావతి ఫ్యాన్సీస్, పుల్ ల్యాన్స్ ప్రక్కన (వేదాయపాళెం) (2) నాయుడుపేట: శ్రీ భాస్కర్ మెడికల్స్ (3) సూళ్లూరుపేట: గుప్తా ఫ్యాన్సీస్ (4) కావలి: విజయలక్ష్మి మెడికల్స్, (5) గూడూ: హుర్డా ఫ్యాన్సీస్ హాస్పిటల్ రోడ్ - చైతన్య ఎలక్ట్రికల్స్ (కుమ్మరివీధి) - డై. మోహన్ (టెంకాయల వ్యాపారం కన్యకా ప: ...శ్వరి గు. వద్ద) - డా. ఎ. రమణయ్య (అశోక్ నగర్), (6) వెంకటగిరి: నంది ఫ్యాన్సీస్

Sai Adv., 20515

ప్రభుత్వ రాయితీల వల్ల పరిశ్రమకు నష్టం!

మన దేశంలో అత్యధిక చిత్రాలను అందించి రాష్ట్రంగా ఖ్యాతి గాంచిన ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు రికార్డు స్థాయిలో ఫ్లాప్ చిత్రాలను అందించడంలో ప్రసిద్ధి పొందింది.

నిర్మాణ వ్యయం నిర్మాతల చేతుల నుంచి దాటిపోయింది. పారితోషికాలు విపరీతంగా పెంచడం తోపాటు చెల్లా చెదురుగా ఉన్న నటీ నటులను, సాంకేతిక విభాగాలను ఒక చోట చేర్చి, హడావుడిగా రీళ్లు చుట్టి తొందరలో ప్రతి విషయంలోనూ రాజీ పరవలసి వచ్చినందువల్ల క్వాలిటీ దెబ్బ తింటోంది. అసలు తీసిన చిత్రం విడుదల చేయడానికి తల ప్రాణం తోకకు వస్తోంది. కొన్ని ప్రాంతాల కొనుగోలుదారులు అంగీకరించినంత సొమ్మును చెల్లించలేక పోతున్నారు.

ఈ స్లంప్ పరిస్థితి వస్తుందని అందరికీ తెలుసు. ఎందుకొచ్చిందీ కూడా తెలుసు. విపరీత పన్నులే ప్రభుత్వం ఇచ్చే రాయితీలే అందుకు కారణం. ఈ విషయంలో ప్రభుత్వ అంచనాలు తలకిందులైనాయి. ఈ ప్రభుత్వ ప్రోత్సాహం మూలంగా తెలుగు సినిమా రంగం స్వరాష్ట్రంలో అభివృద్ధి చెందలేదని ఎలుగెత్తి చాటుతున్నారందరూ- నలుగురైదుగురు స్టూడియో అధినేతలు తప్ప రాయితీల వల్ల ప్రభుత్వానికి నష్టం, నిర్మాతలకు కష్టం అని జగ్గయ్య వంటి ప్రముఖులు ముఖ్యమంత్రి విజయ భాస్కరరెడ్డి సమక్షంలో ఎంత మొత్తుకున్నా అయన పట్టించు కోలేదు. పదే పదే ఈ విషయం తన దృష్టికి వచ్చినరికి ఇప్పుడు ఆలోచిస్తున్నారు. ఈ మారు మన రాష్ట్ర బడ్జెట్‌లో రాయితీలలో మార్పు ఉండి తీరుతుందని చిత్ర ప్రముఖుల అభిప్రాయం. అందుకే కొత్త చిత్రాలు ప్రారంభించే ఇద్దరు ముగ్గురు నిర్మాతలు బడ్జెట్ వరకు ఆగుతున్నారు. మన సినిమా రంగాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమగా గుర్తించక పోయినాజి అది ఇప్పుడు భాయిలా పరిశ్రమ కింద లెక్కబుజు అన్నారు గతంలో సూపర్ హిట్ చిత్రాలు అందించిన ఒక నిర్మాత.



ప్రెసిడెంటు గారి అల్లుడు సుధాకర్, బ్రహ్మానందం

ప్రెసిడెంటుగారి అల్లుడు

వళ్లు చూపడంలో సిల్క్ స్మిత వెనుకబడి పోతూంది!

ప్రెసిడెంటు గారి అల్లుడు ఎంతో గొప్పవాడై వుంటే తప్ప ఈ సినిమాకి ''ప్రెసిడెంటు గారి అల్లుడు'' అని పేరు పెట్టరు. కాని ఈ అల్లుడిలో అంత గొప్పతనమేమీ కనపడదు. ఇతను మొదట్లో ఒక గూండా, ఒక ఘరానా దొంగ. ప్రెసిడెంటు గారి బంధువొకరు లక్షల డబ్బు ఆశ చూపటంతో ఢిల్లీ నుంచి వచ్చిన ఒక పెద్ద అధికారుగా ప్రెసిడెంటు గారి ఇంట్లో మకాం పెట్టారు. ప్రెసిడెంట్ గారి కూతురు లావణ్యను ప్రేమించి పెళ్లి చేసుకునేందుకు నటన సాగిస్తారు. ఇక్కడ యితనికి రెండు మంచి లక్షణాలు అలవడ్తాయి. అందులో ఒకటి లావణ్యను మనస్ఫూర్తిగా ప్రేమించటం; రెండవది దుష్టులుగా వున్న ఈ వ్యక్తి దుష్ట శిక్షణ జరపటం! ఆ ఉద్దేశంతో విలన్‌గా చలామణి అవుతున్న భూపతిని ఎదిరించి హీరోగా నిలుస్తారు. ఇంతకూ ఈ హీరో పాదించించేదిమిటంటే తన కండ బలంతో విలన్ల మక్కెలు విరగ్గొట్టి తన ప్రియురాలిని తన స్వంతం చేసుకోవటం. ఒక గూండాను హీరోను చేసి కథ నడిపారు దర్శకుడు సునీల్‌వర్మ.

ఇంత గొప్ప అల్లుణ్ణి సంపాదించిన ఆ ప్రెసిడెంటు గారిని గురించి కూడా కొంత తెలుసుకోవటం అవసరం కదా. పేరు గాంచిన వానరెడ్డి వంశం నుంచి వచ్చిన ప్రభావతీ దేవి మంత్రి ఎలక్ట్రిక్స్‌లో భూపతి అనే మోతుబరిని ఓడించి మంత్రి ప్రెసిడెంటు అవుతుంది. ఎన్నికైనప్పటి నుంచి ఆమె తన ఇల్లు, తన తాగుబోతు భర్త, తన కూతురు తనకు కాబోయే అల్లుడు, తెరుగుబోతు

గ్రిద్దలూరు గోపాలరావు

కొడుకు వీళ్ల విషయాలు చక్కదిద్దు కోవటంలో తల మునకలవుతుంటే కాని ప్రజలకు చేసే సేవ కనిపించదు.

ఇక భూపతి పేరుకు విలనే కాని పరమ చచ్చు రకం. చివరన ప్రెసిడెంటు ప్రభావతి అతడ్ని తుపాకితో కాల్చి చంపుతుంది. భూపతితో చేతులు కలిపిన త్రాగుబోతు కొడుకును కూడా కాల్చి చంపేస్తుంది.

ఓంకార్ వ్రాసిన కథ మొదట రాజకీయాలతో ప్రారంభమై కుటుంబ సమస్యల్లో ఇరుక్కు పోతుంది. పల్లెటూరు వాతావరణానికి

కొరవ 11 పేజీలో

కథే మార్చేసింది శ్రీదేవి!

''కొందరు తారలు సీన్‌లను, డైలాగ్‌లను మార్చిస్తూంటారు. నేనలా ఎన్నడూ చేయలేదు; కాని ఇటీవల మరో విధంగా భాగ్యరాజా చేత సబ్జెక్టిని మార్పించాను,'' అంది శ్రీదేవి. నవ్వుతూ ఆమెనూ, అనిల్ కుమార్‌ని ''ఒరు ఊరిలే రాజకుమారి'' !ని తమిళ చిత్రాన్ని హిందీలో నిర్మించడానికి భాగ్యరాజా బుక్ చేశారట. ఒక రోజు తమిళంలో తను తీసిన మరో చిత్రం ''పిట్టలే పోషంగా''(అదే చిత్రం గౌరమ్మా నీ మొగుడెవరమ్మా తెలుగింప బడుతోంది)ను శ్రీదేవికి, అనిల్ కుమార్‌కు ప్రదర్శించాడట. విక్స్‌లెంట్, ముందు దీన్ని హిందీలో తియండి. ఆ తర్వాత ''ఒక ఊరిలో రాజకుమారి'' చిత్రానికి వెంటనే మేం ఎలాగో కాల్‌షీట్లు సర్దుబాటు చేస్తాం,'' అందట శ్రీదేవి. భాగ్యరాజాకు సరేననక తప్పలేదు.

బేబీ షామిలికి ఊర్వశి శారద సలహా

ఎ.వి.ఎం. స్టూడియో సెట్‌లోకి వెళ్లబోతున్న బేబీ షామిలి, ఫ్లోర్ బయట కూర్చొనున్న ఊర్వశి శారదను చూసి, ''గుడ్ మార్నింగ్ ఆంటీ!'' అంది. ఆ అమ్మాయిని శారద దగ్గరికి పిలిచి '' నీది చాలా అందమైన ముఖం. చక్కని భావ ప్రకటన చేసే కళ్లు. నువ్వు రోజు రోజుకీ లావు అయిపోతున్నావు. తగ్గడానికి ఇప్పట్నుంచే బాగా కృషి చేయాలి. స్విట్స్ మానేసి, వ్యాయామం చేయాలి. త్వరలోనే నువ్వు పెద్ద హీరోయిన్‌వి అయిపోతావు. ఏం'' అంది.

కొరవ 11 పేజీలో

సెన్సార్ కత్తెరలో సర్వనాశనం

సమరం

సెన్సార్ అధికారుల వింత పోకడల వల్ల 'ఖైమా' అయిన చిత్రాల జాబితాలో వర్ధమాన నటి రోజా తన సర్వస్వాన్నీ ధారబోసి తీసిన 'సమరం' చిత్రాన్ని కూడా చేర్చవచ్చు. ప్రైటిల్స్‌లో చూపిన విధంగా 'నెవర్ బిఫోర్ -నెవర్ ఎగైన్' భారీతనం ప్రతి ఫ్రేమ్‌లో కనపడుతుంది. దేశంలో జరిగిన పలు వాస్తవిక సంఘటనల యథాతథ చిత్రీకరణి సెన్సార్ కత్తెరకు కారణమైనట్లుంది. ఈ చిత్ర దర్శకుడు సెల్వమణి ఇంతకు ముందు రాజీకొచ్చాంది హత్యేరంతం నేపథ్యంలో తీసిన 'విధ్వంసం' నేటికీ సెన్సార్ చిక్కుల వల్ల డబ్బాలలో మగ్గుతూంది. తమిళనాడులో ఐ.ఎ.ఎస్. అధికారిణి చంద్రలేఖ ముఖంపై రాజకీయ వాదుల ప్రోత్సాహంతో కొందరు గూండాలు కుమ్మరించిన యాసిడ్ దుర్ఘటన, లాంటాయి బాంబు ప్రేలుళ్లు 'సమరం'లో చేలు చేసుకొన్నాయి. వీటి నేపథ్యంలో సాగిన సన్నివేశాలు, సందర్భోచిత మాటలకు అంట కత్తెర వేయడం వల్ల సినిమా ప్రథమార్ధంలో చక చకా నడిచిపోతూ ఒకానొక దశలో ప్రేక్షకులు ఆ పేరును అందుకోలేక గందరగోళ పడిపోతారు. సన్నివేశాల పైనే కత్తెర ప్రభావం చూపిన అధికారులు చిత్రంలోని విపరీతమైన హింస, అశ్లీలతపై మాత్రం కన్నెత్తి చూడనట్లుంది. మనుషులను నిలువెల్లా

అల్లూరు రహీం

పిల్చివేయటం, తలలను ప్లేట్లలో పెట్టి ఇవ్వడం, యవ్వనంలో వున్న ఆడ పిల్లలను తల క్రిందులుగా వ్రేలాడ దీసి డ్రాయరుపై చూపించడం, వాంప్ నటి స్మిత శృతిమించిన శరీర పంపు సొంపుల ప్రదర్శనను ఎందుకు మినహాయించారో అర్థం కాదు. బాంబ్ బ్లాస్టింగులు, కారు చేజింగులు, భారీ పోరాటాలు, కైలులో మానవ హక్కుల ఉల్లంఘన, పాటల చిత్రీకరణలో దర్శకుడు కృత కృత్యుడయ్యారు. అయితే జైలులో పురుష ఖైదీలతో స్త్రీ ఖైదీలు స్వేచ్ఛగా కలిసి వుండడం చిత్రీకరించి ప్రేక్షకుల చెవుల్లో పూలు పెట్టారు. అదే విధంగా ఒక ఐ.ఎ.ఎస్. అధికారిణి కుమార్తె, తన ప్రియుడైన ఇన్‌స్పెక్టర్ కోసం స్టేషన్‌కు వెళ్లి అక్కడ దొంగలు, పోలీసులతో కలసి పేకాట ఆడడం అసహ్యంగా వుంది. అన్నింటికంటే ఘోరమేమిటంటే రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ భూకుంభకోణానికి రంగం సిద్ధం చేసుకొంటే పత్రికలు, ప్రతిపక్షాలు స్పందించినట్లు ఒక్క సన్నివేశం లేకపోవడం. సినిమాలో ఎక్కువ మంది తెలుగు నటీనటులున్నా దర్శకుని ప్రభావం వల్ల కాబోలు తమిళ మూస ధోరణి సన్నివేశాలు కాస్త ఎక్కువగా కనవడతాయి.

కథ విషయానికొస్తే కొంతవరకు

కొరవ 11 పేజీలో

కోళ్ల - చేపల పెంపకం దారులకు
అవసరమైన DOB
అనువైన ధర - అత్యంత నాణ్యత
ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ
16 శాతం ప్రోటీనులు కల
నూనె తీసిన తవుడు
మా వద్ద లభించును. వివరములకు సంప్రదించండి.
శ్రీ ధనలక్ష్మి ఆగ్రో ఆయిల్స్ ప్రై.లి.
వావిలేటిపాడు, ముత్తుకూరురోడ్డు, 4 వ మైలు
నెల్లూరు - 524 002. ఫోన్: 28184

కవిత్రయ జయంతుల్లో కవిత్వం పాలు తగ్గుతూంది!

గత 60 ఏళ్లుగా విరామంగా జరుగుతూ సాహితీ అభిమానుల హృదయాల్లో పొరబాలు నింపుతున్న కవిత్రయ జయంతులు ఈ యేడు కూడా సజావుగా జరిగిపోయాయి. ఒకప్పటి జయంతులతో పోల్చితే నానాటికీ వాసి తగ్గిపోతున్నా యన్నది చేదు నిజం. ఈ యేటి కవిత్రయ అవార్డులు స్వీకరించిన ముగ్గురూ డాక్టరేట్లు కలిగిన వాసి ప్రతిభా సంపన్నులే. అయినా ఎందువల్లో విషయ వివరణలో సభాసదులను రంజింప చేయలేక పోయారు. రెండవరోజు 'తెలుగు కన్నడ భారతాల్లో కర్ణుని పాత్ర' గూర్చి సవివరంగా చర్చించిన ప్రొఫెసర్ సుబ్బారావు గారికి కాసింత మినహాయింపు ఇవ్వవచ్చు. ప్రతిరోజూ సభారంభానికి ముందు తమ సుమధుర కంఠాలతో ప్రార్థనా గీతాలు ఆలపించిన ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల విద్యార్థులు జయంతులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

12 తేది తొలినాటి సభను డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారు ప్రారంభించారు. తిక్కన జయంతి సభగా మొదలైన ఈ సాహితీ అనవాయితీ తదనంతర కాలంలో కవిత్రయ జయంతి సభలుగా రూపు మార్చుకొని నాటి నుండి నేటి వరకు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని చెబుతూ, సభల్లో ఇంతకు ముందు మాట్లాడిన కవులు, పండితులు, విమర్శకులను సుద్ధకు తెచ్చారు. అధ్యక్షించిన దుగ్గొట్ట రమణయ్య మాట్లాడుతూ స్వర్గీయ తిక్కనవరపు రామిరెడ్డి నెల్లూరు ప్రజల్లో భారత శ్రవణాసక్తిని కలిగించారన్నారు. కవిత్రయ అవార్డు స్వీకరించిన అనంతరం మైసూరు విశ్వ విద్యాలయం తెలుగు విభాగాధ్యక్షులు డాక్టర్ ఆర్వీ ఎస్. సుందరం నన్నయ-పంప కవుల సాహితీ బంధుత్వాన్ని విశ్లేషించారు. కన్నడిగుడైన నన్నయ తెలుగులో ఆది మహాకవి కావడం, తెలుగు వాడైన

ఏవి తల్లీ! నిరుడు కురిసిన సాహితీ సౌరభములు?

పంప కన్నడంలో మహాకవి కావడం విశేషం. లక్ష శ్లోకాలు గల భారతాన్ని 16 వందల పద్యాల్లోకి కుదించిన మహాజ్ఞాని పంప. నన్నయను కొంతవరకే అనుసరించినా ఇద్దరిలోనూ పర్వాను క్రమణిక వుండడానికి ఒకే విధమైన భారత మూల ప్రతి చూసి వుండడం కారణం కావొచ్చన్నారాయన.

రెండవరోజు సభాధ్యక్షుడు న్యాయవాది శ్రీ మాడభూషి సుందరాచారి తన తొలి పలుకుల్లో భారతంలోని కర్ణుడు గుణహీనుడన్న అభిప్రాయాన్ని వ్యక్తపరచి ఉపన్యాసకుడికి ముందుగానే సవాల్ విసిరారు. బెంగుళూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ టి.వి.సుబ్బారావు 'భారతంలో విషాద చక్రవర్తి కర్ణుడ'న్న వాదనను రక్తి కట్టించను తులనాత్మక పరిశీలన చేశారు. కార్తీకంతో వానలు సరి-భారతం కర్ణునితో సరి; ఆది పర్వం నుంచి స్వర్గారోహణ పర్వం వరకు కర్ణుని గూర్చి ప్రస్తావన లేని పర్వం లేదు; అందుకే కర్ణుని తలపై భారతమన్న వానుడి నేటికీ వినిపిస్తుంది; దైవాంశతో కర్ణుడు పుట్టినా నరకాసురుని అంశ కలవడం వల్ల కర్ణుడు దుర్జనుడైన దుర్యోధనుని సాంగత్యం కొనసాగించారు. ధర్మరాజుకు కుంతీదేవి కర్ణుడు అతని సహోదరుడు అని చెప్పి వుంటే యుద్ధమే జరిగి వుండేది కాదు. భూభారం తగ్గేది కాదు. ద్రౌపదికి వస్త్రాపహరణ జరిగిన సమయంలో పాండవులు తన సహోదరులని కర్ణుడికి తెలియదు. తన మనసులో ధర్మరాజు ఈ ప్రపంచానికంతా రాజు కావాలని మనసారా కోరుకున్నవాడు కర్ణుడని నిర్వచించారాయన. కన్నడంలోని పంప భారతం బీభత్సంగా వుంటుందని కొన్ని సన్నివేశాలు వివరిస్తూ కర్ణునిలోని నాలుగు గొప్ప గుణాలను ప్రస్తుతించారు. అనంతరం బెజవాడ గోపాలరెడ్డి చేతుల మీదుగా శ్రీ సుబ్బారావు కవిత్రయ అవార్డును స్వీకరించారు.

చిట్ట చివర రోజు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన జరిగిన సభ ఆలస్యంగా మొదలైంది. వక్త గూడూరు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. మెహర్‌మణి ఆమె 'తిక్కన భారతం'పై మాట్లాడారు. గ్రంథంలోని విషయం, విధానం పైనే గ్రంథం యొక్క గొప్పతనం ఆధారపడి వుంటుంది. 12 శతాబ్దం వరకూ ఎవరూ మహాభారతాన్ని రాయను ముందుకు రాలేదు. నన్నయ వైదికమత పునరుద్ధరణ కోసం రాజ రాజ నరేంద్రుని కోరిక మేరకు గ్రంథ రచన మొదలిట్టినట్లు చెప్పారామె. అనాడు మతోన్మాదాన్ని రూపు మాపను హరి హర ద్వైత మతాన్ని స్థాపించిన తిక్కన 'విష్ణు రూపాయ సమశ్శివాయ' నినాదంతో సంఘ సంస్కరణకు చేయూతనిచ్చారు. పాత్రల చిత్రీకరణలో తిక్కనను మించిన వారు లేరు. స్వయంగా మంత్రి కావడం వల్ల యుద్ధ పర్వాన్ని ఆయన 'నభూతో న భవిష్యతి'గా రాశారు. నర్తనశాలలో శబ్దాలు లేని యుద్ధ రంగాన్ని సృష్టించడం తిక్కనకే చెల్లిందన్నారామె. 'చావరు నొక్కరు పాండవులు' పద్యం ధృతరాష్ట్రునిలోని సహజ మానవ హృదయాన్ని చక్కగా ఆవిష్కరించిం దన్నారు. మానవ జీవితానికి భారతమని చెప్పిన మహాకవి సమగ్ర వ్యాఖ్య తిక్కనంటూ అవార్డును స్వీకరించారు.

ఉపన్యాసకులు ముగ్గురూ ప్రతిరోజూ సభకు హాజరై ఇతర వక్తల ఉపన్యాసాలు వింటూ కనిపించారు. చివరి రోజు చిన్న సంఘటన జరిగింది. డాక్టర్ మెహర్ మణి సన్మానానంతరం వేదికపై ఫోటో దిగుతున్న వారి సరసన కవి డాక్టర్ ఉంగేల మాలకొండారెడ్డి నిలబడను వెసగ న్నారు ఫోటో సభ్యులకే పరిమితమని డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారు చెప్పడం, ఆయన బాధగా దిగిరావడం, మరి కొంతసేపటికి అక్కడ నుంచి వెళ్లిపోవడం జరిగింది. వర్తమాన సమాజాధ్యక్షుడు శ్రీ పి.వి. రమణారెడ్డి, కార్యదర్శి శ్రీ బి.వి. నరసింహం మూడు రోజుల కార్యక్రమాలను స్వాగత వందనాలతో నిర్వహించారు.



శ్రీకృష్ణదేవరాయ జయంతి సభలో సన్మానం స్వీకరిస్తున్న విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ బి.వి. కృష్ణంరాజు; సన్మాన కర్త చల్లగుండ్ల రామకృష్ణయ్య, పులికంటి కృష్ణారెడ్డి, వర్తమాన సమాజ కార్యదర్శి బి.వి. నరసింహులు

సణుగుడు

(4 పేజీ కొరవ)

అధికారిక కార్యక్రమ మన్నప్పుడు కలెక్టరో, మంత్రో, ఎమ్మెల్యేలో ఆ పని చేయాలి. వారెవరికీ ఏ ప్రమేయమూ లేకుండా ఈయనెవరన్నది ప్రశ్న. జీప్రప హాలులో విజయభాస్కరరెడ్డి ఫోటో ఏ కారణంతో పెడుతున్నట్లు? ముఖ్యమంత్రి హోదాలో అయితే, గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారందరివీ పెట్టాలికదా? జిల్లా పరిషత్‌ల పునరుజ్జీవనానికి ఏమాత్రం కృషి చేసినవాడు కాదు కదా? ఇంకా చెప్పాలంటే ఎన్నికలు లేకుండా నిర్వీర్యం చేసినవాడాయనే కదా? పాపం ముఖ్యమంత్రి గారు ఈ ఫోటోలు, గిటోల న్యూసెన్స్ నానెత్తినెందుకు తగిలబెడతారు, వద్దనుకాక వద్దు అని చెప్పారట కూడా! కానీ భక్త్యావేశంలో వున్న మేగొరకు అది వినిపించలేదు. మేగొరెలో అంతటి భక్త్యావేశం ఎందుకు కల్గినట్లు? ఆయనకు సంబంధించిన ఫైళ్లు రెండు ముఖ్యమంత్రి టేబిల్‌పై వున్నాయి. ఒకటి బుజబుజనెల్లూరులో తాను తన మార్గాలలో పొందిన భూమి పేదలకు పంపకం కాకుండా నిలపడం; రెండవది నరసింహుల కొండ క్రింద వున్న బీడు పొలాన్ని ఎపిఐడిసికి అధిక ధరకు అంటగట్టడమూనట. అమాత్రం భక్త్యావేశం ప్రదర్శించకుంటే ఫైళ్లు కదలవనే భయం వుండడంలో తప్పులేదు కదా?

అయితే జిల్లా కాంగ్రెస్‌తో కాని, జిల్లా మంత్రులతో కాని, జిల్లా ఎమ్మెల్యేలతో కాని సంబంధం లేకుండా ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అనవసర రాజకీయ వివాదానికి దారి తీస్తున్నది. ఇతర రాష్ట్ర గవర్నర్ నెల్లూరు వచ్చారు కాబట్టి ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం జిల్లామంత్రి ఆయన్ను స్వాగతించాలి. కాని వారికి తెలియకుండా, వారిని పిలవకుండా కార్యక్రమాలు ఏర్పాటు కావడంతో వారు రాలేక పోయారు. తమను కించ పరిచారనే కినుక నేదురుమల్లి జనార్దనరెడ్డి వర్గీయులందరిలో తలెత్తివుంది. తనకు మాట మాత్రం చెప్పలేదని దీనిని అధ్యక్షుడు ఆగ్రహించి వున్నారు. అసలు నా ఫోటో ఎవరు పెట్టమన్నారని సిఎం అడగడంతో అధికారులూ ఆరకాటంలో పడి పోయారు. ఇదిక ఇలాగే రాజకీయ

శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి గారి వంటికి ముందుగా పూసేసి జారు తప్పుకున్నారు మేగొరె. పెళ్లకూరు భోళాశంకరుడు. ఎదుటకొచ్చి తనను ఉబ్బేసిన వాడే తనకు విశ్వాస పాత్రుడనుకునే అమాయకుడు. అందువల్లే ఈ రాజకీయ చదరంగంలో పావుగా మారిపోయాడు.

* * *

నెల్లూరు జర్నలిస్టుల కావలిలో ఈ మధ్య జరిపిన యూనియన్ సమావేశాన్ని పరోక్షంగా మహా ఘనత వహించిన కావలి పుర ప్రముఖుడు కెఎంకె నాయుడు స్పాన్సర్ చేశాడట. కెఎంకె నాయుడు ఎంతటి ఘనుడో తెలియని పాత్రికేయుడు లేడు. ఆయన వ్యాపార, వాణిజ్య మాయాకార్యకలాపాలు ప్రక్కన బెడితే - కావలి ఇండియన్‌ఎక్స్‌ప్రెస్ విలేఖరి శ్రీ రామమోహన్‌రావును చంపించడానికి విఫలయత్నంచేసిన ఘరానా పెద్ద మనిషిగా ఆయనా విలేఖర్లకు గుర్తుండి తీరాలి. నడిరోడ్డు ఒక రిపోర్టర్‌ను కత్తులతో పొడిచి చంపడానికి యత్నించి, పోలీసులను మాయచేసి, తన కొరుకును సురక్షితంగా కేసునుంచి బయపడవేసుకున్నా ఆమేమీ చేయలేక పోయామన్న చేదునిజం ప్రతి విలేఖరికీ జ్ఞాపకం వుండి తీరాలి. కనీసం బ్రద్దలైన రామమోహన్ జీవితాన్ని, ఆరోగ్యాన్ని చూసినప్పుడైనా గుర్తుకు తెచ్చుకొని వుండాలి. ఏ ఘరానా పెద్దమనిషి పై చర్య తీసుకోమని జర్నలిస్టుల యూనియన్ సమావేశం పెట్టి డిమాండ్ చేసిందో, అదే పెద్దమనిషి ఉచితంగా సరఫరా చేసిన కార్లలో తిరుగుతూ అదే యూనియన్ సమావేశానికి జర్నలిస్టులను తోలుకొని వచ్చారంటే - అసహ్యం వేస్తున్నది ; సిగ్గు కల్గుతున్నది. పాత్రికేయులు ఇంత దిగజారి పోవాల్సిన అగత్యం వుందా? చూసేవారు నోట్లో వూస్తారన్న ఇంగితమైనా వుండనక్కరలేదా? అంతకంటే నీచమైన సంగతి యూనియన్ ఎన్నికల ఖర్చుకని అక్కడ ఓ విలేఖరి చందాలు దండారన్న వదంతి. ఈ రెండింటి పైనా యూనియన్ తగిన చర్య తీసుకుంటే పరువు నిలుస్తుంది. లేకుంటే జర్నలిస్టులందరూ నవ్వుల పాలై పోవాల్సి!

CORAMANDAL AQUA CULTURE LTD.,

Project Office: 24/II/116, Santhi Nagar, Nellore - 524 003.

NOTIFICATION

Applications on plain paper are invited with the details of;

a) Name :

b) Address for communication :

c) Age and Date of Birth :

d) Educational Qualifications :

e) Previous Experience :

f) Salary Expected :

for the post of 'Civil Supervisor' for their farm at Kothakodur village, Thotapalli Gudur Mandal, Nellore District.

Educational Qualifications:

Diploma in Civil Engineering with reasonable experience for estimating, preparing Tender Schedules, finalisation of tenders etc.,

Retired draftsmen can also apply.

Chairman

సమరం

(9 పేజీ కొరవ)

వెంకటరంతం. హోం సెక్రటరీ చిత్రలేఖ (లక్ష్మి) కరుణైన అధికారిణి. బూర్జువా ఆదిశేషు (హిందీ నటుడు పునీత్ ఇస్సార్) రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీరామచంద్రమూర్తికి (కోట శ్రీనివాసరావు) ఎమ్మెల్యేలను కొనడానికి 30 కోట్లు ఇచ్చి అందుకు ప్రతిగా కోట్లాది రూపాయల విలువ చేసే పట్టణ నడిబొడ్డులోని స్థలం ఇవ్వమంటాడు. సి.ఎం. ఒప్పుకోన్నా, చిత్రలేఖ ఆ ఫైలుపై సంతకం పెట్టను నిరాకరించడంతో ఆమె పైకి కిరాయి హంతకుడు సర్దార్‌ను (రఘు) పంపి ముఖంపై యాసిడ్ పోయిస్తాడు. ఆ ... నుండి కోలుకొని డ్యూటీకి ... రోజే మానసిక స్థితి సరిలేని ఆమె కూతురు సుమతి (దేవి) డాక్టర్ల ఆశ చూపి వివస్త్రను చేసి సెక్రటేరియట్ ముందు నిలబెడతారు. ఆ అవమానాన్ని తట్టుకోలేక చిత్రలేఖ ఆత్మహత్య చేసుకొన్నట్లు ప్రచారం చేసి స్వయంగా ఆదిశేషు ఆమెను హతమారుస్తాడు. ఆదిశేషు సంబంధించిన వివరాల ఫైల్‌ను ఆ మురా ట్రాప్ నుండి తప్పించుకొనే సమయంలో పోస్ట్‌బాక్స్‌లో వేసి వుంచడం, అది ఆమె పెద్ద కూతురు భారతి (రోజా) చేరడం జరుగుతుంది. ఫైల్ భారతి వద్ద చేరిన విషయం తెలుసుకొన్న మరో మంత్రి (మన్సూర్ అలీఖాన్) ఆదిశేషుతో చేతులు కలిపి భారతిని మోసగించడంతో, ఆవేశంతో రగిలిపోయిన ఆమె అతన్ని హతమార్చి జైలుకు పోతుంది. అక్కడ కూడా ఆదిశేషు అసిస్టెంట్ జైలర్ సహాయంతో భారతిని హతమార్చను ప్రయత్నించి విఫలమవుతాడు. తనను జైలులో చెరచబోయిన దొంగలలో మానవత్వాన్ని మేల్కొల్పి వారి సాయంతోనే తప్పించుకొని శత్రువులపై సమరాన్ని మొదలెట్టి విజయం సాధిస్తుంది భారతి.

చిత్రంలో భారతి పాత్ర ముందు మిగతా పాత్రలన్నీ డమ్మీలయ్యాయి. హీరో సుమన్-పాటల్లో అక్కడక్కడ ఫైట్లల్లో మాత్రమే కనిపిస్తాడు. మరో ఖల్‌నాయక్ టైప్ హీరో రఘు ఒక పాట, ఒక ఫైటుతో సరి. విజయశాంతిలా పేరు తెచ్చుకోవాలని కాబోలు రోజా బాగా కష్టపడి నటించినా కొంటె చూపులతో కవ్వించే ఆమె ముఖంలో క్యారెక్టర్‌కు కావల్సిన కాఠిన్యత కరువైనదన్నది చేదు నిజం. భారతి పాత్ర మనస్తత్వాన్ని కూడా దర్శకుడు హింసాయుత ధోరణిలోనే నడిపాడు. చిత్రలేఖ పాత్రలో సీనియర్ నటీమణి లక్ష్మి తన సహజ ధోరణిలో మోతాదు మించి నటించింది. పునీత్ ఇస్సార్ విగ్రహ పుష్టి తప్ప నటన నాస్తి. సాంకేతిక నిపుణులలో స్పెషల్ ఎఫెక్ట్ ... మణిమారన్, రవి వళ్ల పంచి కష్టపడిన విధం తెరపై కనపడుతుంది. పన్నీర్ సెల్వం కెమెరా కాస్త్లీకి తగ్గట్టుగా వుంది. సూపర్ సుబ్బరాయన్ ఫైట్సు తప్పక యువతరాన్ని ఆకట్టుకొంటాయి. కొంపెల్ల విశ్వం మాటలు అంతంత మాత్రమైన భువన చంద్ర పాటలన్నింటికీ మేస్ట్రో ఇళయరాజా చక్కని ట్యూన్స్ ఇచ్చారు. రెండు పాటల్లో వాంప్ పాత్రధారిణి స్మిత కన్నా, ఒకే పాటలో కన్పించిన రూపిణి చూడ ముచ్చటగా వుంది. కష్టపడి చిత్రాన్ని తీసినా సెన్సార్ ఆగ్రహ జ్వాలల్లో దర్శకుడు సెల్వమణి ప్రతిభ బుగ్గి పాలయ్యింది పాపం!

ప్రెసిడెంట్ గారి..

(9 పేజీ కొరవ)

సంబంధించిన కథ ఆ వాతావరణాన్ని, పల్లె ప్రజల సమస్యలను పూర్తిగా మరచిపోయింది. కేవలం హీరో విలన్ల ఘర్షణ పడటం, విలన్ తన వదినగారి ఆస్తి స్వాహా చెయ్యాలని ప్రయత్నించడం, ప్రెసిడెంటు గారి అమ్మాయిని వలలో వేసుకునే కుట్రలు పాగించటం, కూతుళ్లకు వారి అమ్మలకు డాన్సులు నేర్పించటం వంటి చౌకబారు విషయాలతో గందరగోళంగా తయారైంది కథ. పల్లెటూరి ప్రజల సమస్యలను, పల్లె వాతావరణాన్ని దర్శకుడు కూడా సరిగ్గా అవగాహన చేసుకోలేక పోయాడు.

పాత్రలకు సరైన రూపకల్పన జరగలేదు. కొన్ని పాత్రలు అసందర్భంగా వస్తాయి. అనవసరమైన విషయాలు మాట్లాడుతాయి అంతలోనే మాయమవుతాయి. కొద్దిసేపు ఎంతో విసుగెత్తిస్తాయి. గొల్లపూడి, చలపతిరావు, ఆయన ఇద్దరు భార్యలు, ఇద్దరు కూతుళ్ల పాత్రలు అనవసరం.

స్క్రీన్ ప్లే కట్ పీసెస్ షాపులా వుంది. సన్నివేశాల్లో పొందిక లోపించింది. అనవసరమైన సన్నివేశాలు చోటు చేసుకున్నాయి. ఏ సన్నివేశంలోనూ పట్టు లేదు. నవ్యత లేదు. తెలివైన ప్రయోగం ఒక్కటీ కనిపించదు.

హీరో పరంగా ఫైట్లు, డాన్సులు షరా మామూలే! హీరోయిన్ అర్ధ నగ్న దృశ్యాలూ మామూలే. అర్ధ నగ్నంగా దర్శన మివ్వడంలో హీరోయిన్లు బాగా ఆరితేరిన సిల్క్ స్మితను మించి పోతున్నారు. ఈ సినిమాలో సిల్క్ స్మిత కూడా కింద జానెడు, పైన బెత్తెడు వస్త్రంతో దర్శన మిచ్చి ప్రేక్షకులను తరింప చేసింది.

హీరోగా భానుచందర్ ఫైట్లలో, డాన్సుల్లో బాగా విజృంభించాడు. హీరోయిన్‌గా వాణీ విశ్వనాథ్ డాన్సులకే పరిమితమైంది. ప్రెసిడెంట్‌గా శారద కుటుంబ సమస్యలతో నలిగిపోతూ బాగా నటించింది. భూపతిగా చరణ్ రాజుకు పెద్దగా అవకాశం లేదు. గిరిబాబు త్రాగుబోతు భర్తగా త్రాగుడికే పరిమితమయ్యాడు. బోసుబాబు త్రాగుబోతు కొడుకుగా రాణించాడు. డాన్సు మాస్టరుగా బ్రహ్మానందం కనిపించి నవ్వుడంతా హాస్యం ఎంత దౌర్భాగ్యానికి దిగజారిందా అనిపిస్తుంది. సుధాకర్ నంగిగా మాట్లాడుతూ హీరోయిన్ను ప్రేమించే ఊహాజనిత దృశ్యాలు. అతని తండ్రిగా గొల్లపూడి సలహాలు వింటుంటే ఎందుకీ చండాలం అనిపిస్తుంది. సుధాకర్ నంగిగా మాట్లాడే స్టైల్ మార్చు మార్చటం మంచిది.

సాయినాథ్ మాటలు ఒకటి రెండు చోట్ల మరుగ్గా వున్నా మిగతా అంతా చప్పగా వున్నాయి. పాటల చిత్రీకరణ హీరోయిన్ అంగాంగ ప్రదర్శనకు అంకితమై పోయింది. శ్రీనివాసులు రెడ్డి కెమెరా కూడా ఈ ప్రదర్శనకు చక్కగా సహకరించింది. మాధవపెద్ది సురేష్ సంగీతం కమ్మగా వుంది. యువ దర్శకులను ప్రోత్సహించటం అవసరం - వారిలో ఏ కొంచెం జవ కనిపించినా; అయితే అంతా నిర్ణీవమైనప్పుడు వారిలో చైతన్యం కోసం విమర్శనాస్త్రం సంధించటం ఎంతైనా అవసరం.

సినిమా

(9 పేజీ కొరవ)

"అలాగే అంటే. థాంక్యూ" అంటి ఫామిలీ కదులుతూ...

చేతులు మారిన భరణీ స్టూడియో

స్వర్గీయ పి.ఎస్. రామకృష్ణారావు, భానుమతి కలసిదాదాపు 45 ఏళ్ల క్రితం తమ ఏకైక పుత్రుడు భరణి పేరున భరణీ స్టూడియో నెలకొల్పిన విషయం చాలా మందికి గుర్తుండే వుంటుంది. ఆ స్టూడియోలో వారు నిర్మించిన "లైలా మజ్ను, విప్రనారాయణ, బాటసారి" వంటి ప్రతిష్టాత్మక చిత్రాలు ఈ తరం ప్రేక్షకులనూ అలరిస్తాయి. ఆ స్టూడియోను సురేష్ అధినేత డి.రామానాయుడు ఇటీవల కొనుగోలు చేశారు. "ప్రస్తుతపు చిత్రసీమ పరిస్థితుల దృష్ట్యా మీరు మద్రాసులో మళ్లీ చిత్ర నిర్మాణం కొనసాగిస్తారా? అందుకు ఇది నాందిగా భావించవచ్చు" అని అడిగితే, రామానాయుడు నవ్వుతూ, "ఫ్లోర్‌లు అన్నీ పడగొట్టి ఫ్లాట్‌లు కట్టిస్తానేమో. ఇంకా ఏ నిర్ణయానికీ రాలేదు" అన్నారు.

"భరణీస్టూడియో విక్రయానికి ఉందని ముందుగా తెలిసి వుంటే, ఎంత రేటుకైనా మేమే కొనేసి ఉండేవాళ్లం," అన్నారు ఆ స్టూడియో పక్కనే వున్న ఎ.వి.ఎం. స్టూడియో అధినేతలు.

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-
అర్ధ సంవత్సర చందా రూ. 50/-
విడిప్రతి రూ. 2.00

బడ్జెట్‌లోగా నిర్ణయం తీసుకుంటే
బ్రహ్మాండమైన లాభం మీదౌతుంది!

అందమైన, దృఢమైన, సౌకర్యవంతమైన ఇళ్లతో
పాటు ఆకర్షణీయమైన, జేబు బరువు పెంచే
పొదుపు కూడా అందిస్తున్నాం

స్వయంగా వచ్చి ఆ లాభదాయక విధానమేమిటో తెలుసుకోండి!



విజయసాయి అపార్ట్‌మెంట్స్
15/981, వెంకట్రామపురం, నెల్లూరు.

మినీ బైపాస్ రోడ్డు అనుకొని, గృహప్రవేశానికి త్వరత్వరగా రెడీ అవుతున్నాయి

సౌకర్యాలెన్నో
* 830 నుంచి 935 చ.అ. విశాలమైనవి
* నిర్మాణంలో నాణ్యతకు తిరుగులేదు!
* బ్యాంకుల నుంచి హోం లోన్ సదుపాయం
* రెండు బెడ్‌రూముల ఫ్లాట్స్!

సుఖాలూ అన్నీ!
* చెప్పిన సమయానికి ఇల్లు స్వాధీనం
* లిఫ్ట్, పుష్కలంగా నీరు, మంచి గాలి
* వాస్తు ప్రకారం ఇల్లు అమరిక
* పార్కింగ్ స్థలం, భూకంపాల నుంచి రక్షణ.

ప్లానింగ్, సూపర్‌విజన్
శ్రీ భారత్ బిల్డర్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఫోన్: 29363

వివరాలకు సంప్రదించండి
శ్రీ విజయసాయి కన్‌స్ట్రక్షన్స్
సాయిబాబా కాంప్లెక్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు 1.
ఫోన్: 26712

జనవాణి

(3 పేజీ కొరవ)

అలంకరిస్తున్నది. గుడి దగ్గర మండి అనే దారి వారాయణ రెడ్డి ఇంటి వరకు చాలా చీకటిగా వుంటుంది. వీధి లైట్లు ఒక రోజు వెలిగితే వారం రోజులు వెలగవు. ఈ ప్రాంతాలలో మధ్యలోనా ఒక బిట్ కానిస్టేబుల్ కనిపడదు. రాబోయే వింతాకాలు ఈ ప్రాంతంలో ఎస్.ఐ. గారు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే దొంగ తనాలకు అన్తు అవు వుండదు.

నెల్లూరు - పి.వి.నరసింహారావు

టి.టి.డి. కళ్యాణ మండపంలో అన్యాయం

నెల్లూరు టి.టి.డి. కళ్యాణ మండపంలో వివాహానికి 24 గంటలకు దాదాపు 2500రూపాయలు వసూలు చేస్తారు. డబ్బు కట్టించు కొనేటప్పుడు వంటకు పాత్ర సామానంతా వుంది. వారు బయట తెచ్చుకోనక్కరలేదని చెప్తారు. వివాహ సమయానికి అన్నీ చిల్లి బొచ్చులు, కిలాయిలేని పాత్రలు చూపిస్తారు. వీటికి ఎల్లి తరలబడి రిపేర్లు లేనట్లుంది. దీనివల్ల అక్కడ పెళ్లి ఏర్పాట్లు చేసుకొనేవారు పడరాని పాట్లు పడుతున్నారు. పాత్రలు సక్రమమైన స్థితిలో వుంచడానికి టి.టి.డి. యాజమాన్యానికి గతిలేదా? పెళ్లికి ముందు రోజు వెయ్యి రూపాయల అదనపు డిపాజిట్ తీసుకొని ఏవేవో కుంటిసాకులు చెప్పి వాటిని తిరిగి ఇవ్వరు. కోట్లాది రూపాయలు ఆర్జనవుండే టి.టి.డి. వారే ఇలా తయారైతే ఎలా?

నెల్లూరు - డి.మస్తానయ్య

ఎస్.ఎస్.సి. పరీక్షలు ఉదయం పూట పెట్టండి

మార్చి 30 తేది నుండి ఏప్రిల్ 16 వరకు జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 2.00 వరకు జరుగుతాయని ప్రభుత్వం ప్రకటన చేసింది. పరీక్షలు జరిగే ఆ సమయంలో విపరీతమైన ఎండలు వుంటాయి. జరుగు గదుల్లో ఉక్కపోత మధ్య ఆ సమయంలో విద్యార్థులు అల్లాడిపోతారు. అందువల్ల అందరికీ యోగ్యంగా వుండే ఉదయం 8.30 నుండి 11.00 వరకు జరిపితే బాగుంటుందని మనవి.

నెల్లూరు వావిళ్ళన సుబ్రహ్మణ్యం

ఆదివారం పనిచేసే బ్యాంకు కావాలి!

పెరుగుతున్న జనాభా, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో వుంచుకొని జిల్లా ప్రధాన కేంద్రాలలో ఆదివారం పూట కూడా పనిచేసే బ్యాంకులను ఏర్పాటు చేయాలి. ప్రస్తుతానికి ఈ విధమైన బ్యాంకులు మదరాసు, హైదరాబాదు వంటి నగరాలకే పరిమితమై వున్నాయి. ఏదో ఒక బ్యాంక్ తమ శాఖను ఆదివారం పనిచేసేలా చేస్తే విద్యార్థులు, వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలకు ఎంతగానో అనువుగా వుంటుంది.

నెల్లూరు కోటేశ్వరరావు



కావలి కొత్త టెలిఫోన్లు కలేనా?


ఈ సంవత్సరం మార్చిలోగా తమ టెలిఫోన్ ఎక్ఛేంజిని వేయి లైన్ల ఎక్ఛేంజిగా మారుస్తారని గత మూడేళ్లుగా కావలీయులు ఎదురు చూస్తున్నారు. ఇటీవల ఒక అధికారి వచ్చే సంవత్సరం వరకు కొత్త కనెక్షన్లు రావని చెప్పిన వార్త పిడుగు పడినట్లు తోచింది. అండర్ గ్రౌండ్ కేబుల్స్‌ను అతి త్వరలో తెప్పించి వేయి లైన్ల పని మొదలెట్టుతారట. గతంలో ఒకసారి కావలి ఆటోమాటిక్ ఎక్ఛేంజి సామగ్రి గుంటూరుకు తన్నుక పోయారట. కావలిలో నాయకులకు కొదువ లేదు, సమస్యలకు కొదువ లేదు, సమష్టి కృషే కొరవడింది.

కావలి సుజాతా కె.నాగరాజరావు

ఇంటి పన్నుల వసూలు అస్తవ్యస్తం-అయోమయం

టౌన్‌లోని గృహ యజమానులకు పురపాలక సంస్థ వారు ఇంటి పన్ను డిమాండ్ నోటీసులు జారీ చేస్తున్నారు. గతంలో చెల్లిస్తుండిన ఇంటి పన్ను పైన నూటికి 75 రూ. లెక్కన హెచ్చించి పన్ను వసూళ్లకు బిల్లు కలెక్టర్లు వుపక్రమించారు. భవన విస్తీర్ణం దానిని ఉపయోగిస్తున్న పద్ధతిని బట్టి పన్ను మదింపు చేసే పద్ధతి సిద్ధాంతరీత్యా పాత పన్ను విధానం కంటె మంచిది. కానీ ఖచ్చితమైన విధానాలు పాటించక పోవడం వల్ల అనేక గృహాలపై ఈ పన్ను మూడు, నాలుగు రెట్లు పెరిగి పోయింది. మునిసిపాలిటీ ప్రజల విజ్ఞప్తులను పెడచెవిన పెడుతున్నది. పద్ధతంటూ లేక పెరిగిన పన్నుల ఫిర్యాదులను సామరస్యంగా కమీషనర్ పరిష్కరిస్తే బాగుంటుంది.

నెల్లూరు -ఆచార్య పి.సి.రెడ్డి



జమీన్‌రైతు

సంవత్సర చందా	రూ. 100/-
అర్థ సంవత్సర చందా	రూ. 50/-

విడిప్రతి రూ. 2.00

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,